సంపుటం 11 సంచిక 271

స్థాపితము 1928 రిజిష్టరు నం H 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 11-10-1958 శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు

7 నయాపైసలు

100939

ప్రెసిడెంట్ మీర్జాచర్యకు కారణం

బొంబాయి, అక్టోబర్ 10: పాకిస్తాన్ సర్వసేనాని జనరల్ అయూబ్‌ఖాన్ పాకిస్తాన్‌లో రాజ్యాంగాన్ని ప్రెసిడెంటు మీర్జా రద్దు పరచక్షిచో బలవంతాన ప్రభుత్వంలో మార్పు తీసుకురావడానికి సైన్యం పనిచేయాల్సి రాగలదని హెచ్చరించిన తరువాతనే ప్రెసిడెంటు మీర్జా ప్రస్తుత చర్య తీసుకొన్నట్లు రేడియో పాకిస్తాన్ వెల్లడించింది.

పాకిస్తాన్ పరిస్థితి అధోగతిగా ఉందనీ దేశం కుక్కలనక్కలపాలు కాకుండా చూడాల్సిన అవసరం ఉందనీ తానూ, ప్రెసిడెంటు మీర్జా ఏకాభిప్రాయానికి వచ్చి ప్రజల హక్కులను భద్రపరచడానికి సైన్యమే గత్యంతరమని తెల్పినట్లు అయూబ్‌ఖాన్ ఒక విలేఖరికి చెప్పాడు.

దసరా, దీపావళి పండుగలకు

ప్రసిద్ధి చెందిన ధర్మవరం, కంచి, బెనారెస్, బెంగుళూరు పట్టుచీరెలు, నూలు చీరెలు, బ్లౌజ్ పీసులు చోలీ కనుములు

వివిధ రంగులలో, నవీన నమూనాలలో సరిక్రొత్త సరుకు.

ధర్మవరం సిల్క్ హౌస్

జనరల్ బజార్, సికింద్రాబాద్.

(Publicity Arts)

సాంకేతిక - ఆధ్యాత్మిక విజ్ఞానాల సమన్వయమే ప్రగతికిమూలం

మళ్లీ తక్షణమే రైస్ మిల్లుల ప్రారంభం

హైద్రాబాద్, అక్టో 10

ఆంధ్రలో బియ్యం మిల్లులన్నీ తక్షణమే తిరిగి ప్రారంభింపబడుతాయి. వారంరోజుల క్రితం మూసివేయబడిన ఈమిల్లులు తెరువాలని ఈవేళ రైస్ మిల్లర్ల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలిసిన తరువాత నిర్ణయించబడింది.

భారత ప్రభుత్వానికి రైస్ మిల్లర్ల కోర్కెలను తాను తప్పక తెలియజేయగలవని ముఖ్యమంత్రి మిల్లర్ల ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చారు.

మిల్లులు మూసివేయబడినందున రాష్ట్రంలో కృత్రిమంగా ఆహారపు కొరత ఏర్పడిందనీ ఇందువలన ధరలు అనవసరంగా పెరిగాయనీ మిల్లర్లకు ముఖ్యమంత్రి తెలిపాడు. (యు.పి.ఐ)

భారతీయ చారిత్రక రికార్డుల కమిషన్

త్రివేంద్రంలో డిసెంబర్ 28,29న సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10

కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానంపై, భారతీయ చారిత్రక రికార్డుల కమిషను 34వ సమావేశం త్రివేండ్రంలో డిసెంబర్ 28, 29వ తేదీలలో జరుగుతుంది.

పరిశోధన, ప్రచురణ సంఘం 28వ సమావేశం, ప్రాచీనవస్తువు సంరక్షకుల జాతీయ సంఘం 10వ సమావేశం అదేకాలంలో అక్కడే జరుగుతాయి.

భారతీయ చారిత్రక రికార్డుల కమిషన్‌ను 1919లో ఏర్పాటు చేశారు. అది ఈనాడు సర్వాంగ సమేతమైన సంస్థగారూపొందింది. దేశవ్యాప్తంగా రికార్డుల వ్రాత ప్రతులకోసం అన్వేషణ జరపడం, ఆధునిక పద్ధతుల ప్రకారం వాటిని సంరక్షించడం, వాటిప్రచురణకుమార్గాలుఆలోచించడం. ఈ కమిషను చేసే పనులు. స్థూలంగా చెప్పాలంటే, భారతీయ చరిత్ర రచనకు ఆధారమయ్యే సాధన సామగ్రిని సేకరించడం ఈ కమిషను విధి.

.....

లెబనాన్‌నుండిఅమెరికా సైన్య ఉపసంహరణ

నిర్నిబంధంగా జరుగాలని

లెబనాన్ ప్రధాని డిమాండు

బీరుట్, అక్టోబరు 10

లెబనాన్‌నుండి యునైటెడ్‌స్టేట్సు తన సైన్యాల ఉపసంహరణని పరిస్థితులు వర్ధదని పక్షంలో ఈ నెలాఖరు వరకుఉపసంహరింపగలదని యు ఎస్. విదేశాంగశాఖ చేసిన ప్రకటనకు మాతన లెబనాన్ మంత్రివర్గం ఆక్షేపణ వ్యక్తపరచినది. అమెరికా తన సైన్యాల ఈ నెలాఖరు వరకు నిర్నిబంధంగా ఉపసంహరించుకొనాలని కోరినది.

ఈ సందర్భంలో లెబనాన్ మంత్రిమండలి చేసిన నిర్ణయాలు యు-ఎస్-రాయబారికి అందివ్వబడినవి. లెబనాన్ ప్రధాని రషీద్ కరామి అమెరికాతన సైన్యాల ఉపసంహరణకు ఎట్టిషరతులు పెట్టడం సహింపదని ప్రకటించాడు.

.....

గుంటూరులోని బి. ఐ టి. కంపెనీ కార్మిక సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రద్దు చేయబడింది.

సోషియల్ క్లబ్ ములుకనూరు

1957 సంవత్సర తృతీయ వార్షిక సభ

ములుకనూరు, అక్టో 10

సోషియల్ క్లబ్బు ములుకనూర్ యొక్క తృతీయ వార్షికసభ ఇటీవల జరిగినది.

సభా కార్యక్రమమునకు ఈక్లబ్బు సభ్యులైన శ్రీ సి. వెంకటేశ్వర్‌రావు బి-డి-ఒ గారు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. కె విశ్వనాథరెడ్డి క్లబ్బు కోశాధిపతిగారు కార్యదర్శి గారిచే తయారుచేయబడిన నివేదికనుమరియు ఆదాయవ్యయముల పట్టికను చదివి వినిపించి సభ ఆమోదమును పొందినారు. ఈ క్లబ్బు 1955లో స్థాపితమై నేటికి రు. 813ల విలువగల ఆస్తిని కలిగియున్నది.

గౌరవనీయులైన శ్రీ డి. సంజీవయ్య మంత్రిగారు మరియు గౌరవనీయులైన శ్రీ కళా వెంకట్రావు రెవిన్యూ మంత్రిగారు క్లబ్బును దర్శించిన సమయమున ఇచ్చిన అభిప్రాయములను చదివి వినిపించబడినవి.

ఈ వార్షిక సభ సందర్భములలో ఆటల పోటీలు జరుపబడినవి అందులో గెలుపొందిన వారికి బహుమతులు పంచబడినవి.

శ్రీయుతులు జిన్నా మల్లారెడ్డి, పి. చంద్రయ్య, ఎ-కె విశ్వనాథరెడ్డిగార్లు ఉపన్యసించిరి.

ఈ సభలో ఈ క్రింది కార్యవర్గము ఎన్నుకొనబడినది.

డాక్టర్ ఎస్. పి. నాగేశ్వర్‌రావు కార్యదర్శి, ఎ-కె-విశ్వనాథరెడ్డి కోశాధిపతి, పడాల రాజమౌళి వైజ్ఞానిక కార్యదర్శి. కె. గోపాలరాజు ఇన్‌డోర్ గేమ్సు కార్యదర్శి, రాజ మహ్మద్ అవుట్‌డోర్ గేమ్సు కార్యదర్శి, హబీబుల్ రహమాన్ జేగు కార్యవర్గ సభ్యులు, ఎల్-ఎస్-రాజుగారు కార్యవర్గ సభ్యులు.

బలూచిస్థాన్ నాయకుడుసమద్ ఖాన్, మాజీమంత్రిఖురోలఅరెస్టు

బాషానీ నాసిర్‌తోకలిసి కుట్ర పన్నాడట

తూర్పుపాకిస్తాన్ అసమర్థులైన ఉద్యోగుల బర్తరఫ్‌కు ఉత్తరువు

కరాచీ, అక్టోబరు 10

దేశ ప్రయోజనాలకు విరుద్ధమయిన కార్యక్రమాల్లో పాల్గొంటున్న నేరంపై యీ ఉదయం క్వెట్టాలో ప్రముఖ బెలూచిస్థాన్ నాయకుడు ఖాన్ అబ్దుల్ సమద్ ఖాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టుచేసింది. బ్లాక్ మార్కెటింగ్ నేరానికి గాను నూన్ మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్న ఎం. ఏ. ఖురోనుకూడా గత రాత్రి అరెస్టుచేసి జైలులో పెట్టారు.

ఈ మధ్య మౌలానాబాషానీ కెయిరో వెళ్ళినప్పుడు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌తో కుట్రపన్నాడని నేడు ప్రెసిడెంట్ ఇస్కిందర్ మీర్జా ప్రకటించాడు.

తూర్పు పాకిస్తాన్‌లో అసమర్థులైన ఉద్యోగుల నందరినీ తక్షణమే ఉద్యోగాలనుండి తొలగిస్తూ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ ఉమ్రావ్‌ఖాన్ ఉత్తర్వుచేశాడు.

తూర్పు పాకిస్తాన్‌లో అదనపు ధాన్యాన్ని కరాచీ పంపాల్సిందిగా కూడా ఉత్తర్వు చేయబడింది. తూర్పు పాకిస్తాన్ వ్యవహారాల పరిశీలనకు చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అయూబ్‌ఖాన్ యీనెలాఖరులోగా ఢాకా వెళ్తాడని తెలుస్తున్నది.

మార్షల్‌లా అమలు పరచబడడంతో పాకిస్తానులో ధరలు వెంటనే తగ్గాయి. హైద్రాబాద్ (సింధు)లో గోధుమ ధర మణుగు 16-8-0 నుండి 9- 4 రూపాయలు తగ్గింది. బంగారం ధర తులం రు- 117 నుండి 97కు దిగింది.

జమీందార్లంతా తమవద్ద దాచిపెట్టబడిన ధాన్యమంతా బయటపెట్టి ప్రభుత్వానికి సరసధరకు అమ్మజూపుతున్నారట.

సైనిక పరిపాలన తాత్కాలికం మాత్రమే

ఈవేళ జనరల్ అయూబ్‌ఖాన్ విలేఖరుల గోష్ఠి జరిపి పాకిస్తాన్‌లో మార్షల్‌లా ద్వారా తుడిచిపెట్టబడిన ప్రజాస్వామ్య వ్యవస్థగతి ఇక ఇంతేనను కోనక్కరలేదన్నాడు; కాని మార్షల్‌లా ఎప్పుడు ఉపసంహరింపబడేదీ చెప్పలేదు.

కొత్తరాజ్యాంగాన్ని తయారుచేయడానికి 20-30 మంది మంచి మేధావుల్ని తాను పిలిచి సమావేశపరుస్తాననీ తరువాత ఆరాజ్యాంగంపై రెఫరెండం తీసుకుంటామనీ ప్రెసిడెంట్ మీర్జా చెప్పాడు. పాశ్చాత్యపద్ధతిప్రజాస్వామ్యానికి పాకిస్తాన్ తగదనీ అయితే మరేపద్ధతి ప్రజాస్వామ్యాన్ని అనుసరించాలో త్వరలో తేల్చగలమనీ కూడా అన్నాడు

యూనిటరీ విధానం

పాకిస్తాన్‌కు యూనిటరీ విధానం పై ఏర్పాటైన ప్రభుత్వమైతే బాగుంటుందనీ ఎలక్టొరల్ నియోజకవర్గాల ద్వారా ప్రతినిధులు ఎన్నికవుతారనీ తన అభిప్రాయంగా అయూబ్‌ఖాన్ తెలిపాడు.

ఈ రాత్రికే సుప్రీం కోర్టును, హైకోర్టులను తిరిగి వ్యవస్థీకరిస్తూ ప్రెసిడెంట్ మీర్జా ఆర్డినెన్స్ జారీచేయగలడని తెలుస్తున్నది. కొన్ని పరిపాలనా విషయకమైన మార్పులు కూడా ఉంటాయట.

పాకిస్తాన్ అధ్యక్షుడుగా మీర్జా వ్యవహరిస్తున్నప్లేనీ పరిపాలనా బాధ్యత ఆయనదేనని అయూబ్‌ఖాన్ ఒక ప్రశ్నకు జవాబిచ్చాడు.

ఇండియాతోగల సమస్యలు

కొత్త ప్రభుత్వం ఎలాంటి విధానాన్ని అవలంబిస్తుందన్న ప్రశ్నకు జనరల్ అయూబ్‌ఖాన్ కాశ్మీర్, కాలువనీటి వివాదాల్ని ఇండియాతో సమరసంగా పరిష్కరించుకోడానికి తాము సర్వవిధాలా ప్రయత్నిస్తామన్నాడు ఏదీ కష్టంకాదు, శాంతిప్రదంగా పరిష్కారం కాని దుండదు అని ఆతడు పేర్కొన్నాడు. తన ప్రభుత్వ ప్రధాన బాధ్యత ధరలను స్థిరపరచడమనీ, త్వరలో గరిష్ఠధరలను తాను ప్రకటిస్తాననీ అయూబ్‌ఖాన్ ప్రకటించాడు. మార్షల్‌లా విధింపునుగురించి తాను, పాకిస్తాన్ ప్రధానన్యాయమూర్తితో చర్చించానని కూడా ఆతడు చెప్పాడు.

ఆయా గవర్నర్లు యథాప్రకారం పనిచేస్తారు. వారికి మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్లు, చీఫ్ సెక్రెటరీలుసాయపడతారు.

మార్షల్‌లా నిర్ణయం 20 దినాలక్రితమే తాను గ్రహించాలరహస్యంగా ఉంచానని సర్వసేనాని అయూబ్‌ఖాన్, మరి ముగ్గురు విశ్వసనీయ సైనికాధికారులకు మాత్రమేయీవిషయం తెలుసుననీ మీర్జా బిలిసి ప్రత్యేకవిలేఖరికి తెలియజేశాడు.

మార్షల్‌లా వ్యతిరేక ప్రదర్శనలు

తూర్పుపాకిస్తాన్‌లోని చిట్టగాంగ్ నుండి అందినవార్త ప్రకారం అక్కడి కాలేజి విద్యార్థులు మార్షల్‌లా వ్యతిరేక ప్రదర్శనలు జరిపారనీ వారిని లాఠీఛార్జి అనంతరం చెదరగొట్టారనీ తెలుస్తున్నది. మార్షల్‌లా వ్యతిరేకతను గురించిన తొలివార్త ఇదే.

విమానప్రమాదంలో 19 గురి మృతి

పయెటీ (ఇడాహో) అక్టో 10

ఇక్కడికి సమీపాన గతరాత్రి ఒక రెండింజన్ల సి- 123 ప్రొవ్- టెక్ ఏర్ ఫోర్స్ రవాణా విమానం ప్రమాదానికి గురై మండిపోయినందున 19మంది చనిపోయారు.

ఈ విమానం ఉటానుండి వాషింగ్టన్ పోతుండగా యీ ప్రమాదం జరిగింది. (యు పి ఐ)

అణుజలాంతర్గామి సీ వుల్ఫ్

సముద్ర గర్భంలో 60 రోజులు ప్రయాణం

న్యూలండన్, అక్టోబరు 10

అమెరికన్ అణు జలాంతర్గామి సీ వుల్ఫ్ 60 రోజులపాటు అట్లాంటిక్ మహా సముద్ర గర్భంలో పయనించిన తర్వాత తైకి వచ్చింది ఇంతకుముందు రికార్డు 31 రోజులు మాత్రమే.

తొలి అణు ఇంధనం మార్పుతో ఇంతవరకూ పనిచేస్తున్న ఆ నౌక ఇంతవరకూ 65,000 మైళ్ళకు పైగా పయనించింది.

...—

ఖాలుని మృతికి సంతాప సూచకంగా పాఠశాల మూసివేత

హైద్రాబాద్, అక్టో 10

నిన్న సాయంత్రం వానినీటి వేగముతో మునిసిపల్ మురుగుకాల్వలో పడి చనిపోయిన గోపాలకృష్ణ అనే పిల్లవాని మృతిపట్ల సంతాప సూచకంగా హనుమాన్ శేకిడలోని ప్రభుత్వ కేంద్ర ప్రాథమిక పాఠశాల నేడు మూసివేయబడింది. ఆకుర్రవాడు ఈ స్కూలులో 5వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఒక సంతాప తీర్మానం కావించారు కూడా. (ఎ-ఎస్-ఎస్)

ఉత్తమ నిష్ఠలుగల నాయకత్వావశ్యకత

విద్యార్థులు శాస్త్రులుగా తయారుకాకుండా బాధ్యతా నిర్వహణ సామర్థ్యాన్ని సాధించాలి

హైద్రాబాదు పాలిటెక్నిక్‌లో ఉపరాష్ట్రపతి ఉద్బోధ

హైద్రాబాద్, అక్టో 10

"దేశ ప్రగతికి తోడ్పడినవారు కేవలం శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు మాత్రమే కాదు, మానవతా దృక్పథాన్ని జీర్ణించుకున్న పౌరులు కూడా ను. ఈనాడు స్వాతంత్ర్యానంతరం మన సాంస్కృతిక వారసత్వాన్ని విడువకుండా భౌతికావసరాలస్థాయిని పెంపొందించుకోవడానికి కృషిచేయడమే మనధర్మం. ఇందుకు నిపుణులుగా తయారుకావడం కోసమే పాలిటెక్నిక్‌లు అవసరమవుతున్నాయి" అని నేడు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ హైద్రాబాద్ పాలిటెక్నిక్ విద్యార్థి యూనియన్‌ను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

అయితే శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు మాత్రమే దేశాన్ని ప్రగతి పథాన నడిపించజాలరు, ఆరోగ్యవంతమయిన శరీర దార్ఢ్యం. మానసికసుస్థిరత, వివేకవంతమైన మనస్సు. ఉదార స్ఫూర్తి కూడా అవసరం అని ఆయన అన్నారు.

మనదేశంలో ప్రజాస్వామ్య విధానాన్ని అమలు జరుపుతున్నాం. అయినా ప్రపంచంలో అనేకచోట్ల జరుగుతున్న సంఘటనలు గమనిస్తే ప్రజాస్వామ్యాన్ని అమలు పరచడం తేలికపని కాదని తెలుస్తుందని డా॥ రాధాకృష్ణ పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య విజయానికి సాంకేతికభావం, పరిత్యక్తిలోని విలువనుకుల మత విచక్షణ లేకుండా గుర్తించడం అవసరమని రాధాకృష్ణన్ అన్నారు. కాగా ప్రతినిధి మానవాభ్యున్నతికి తోడ్పడేవ్యక్తి అనిగుర్తించాలి, అలాగే ఇతరవ్యక్తులతో సౌభ్రాతృభావం నెరపాల్సిన బాధ్యతఉన్నట్లు కూడా గమనించాలి అని ఆయన కోరారు.

అందువలన రోషకావేషాలు లేకుండా సుసంస్కృత మనస్సుకలిగి సౌభ్రాతృభావ స్ఫూర్తిగలవారే మనకు కావాలని ఆయన ఉద్బోధించారు.

"దేశానికి మచ్చిష్కులుపనాయకత్వం కావాలి విద్యార్థులు తమ విద్యాసంస్థలలో టీచర్లను ఇతరులను శాసించడానికి ముందు తమ శక్తిసామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ఉత్తమము. తమ ఆదర్శాలకు దూరమై విద్యార్థులు ప్రపంచాన్నే శాసించజూస్తున్నారు. యిది విచారకరం. ముందు మీరు సుసంపన్నులు కాకుండా శాస్త్రజ్ఞులు కారలేనప్పుడు ఖిన్నాభిన్న వ్యక్తిత్వాలు కలవారవుతారేగాని క్రమశిక్షణతోడి సుసంస్కృత భావుకులు కాజాలరు. కాలేజీలోనే మీరిక్షణ పొందాలి. లేకుంటే దేశపునర్నిర్మాణంలో ఇక మీరెందుకూ కొరగాని వారవుతారు" అని డా॥ రాధాకృష్ణ విద్యార్థులకు హితవు గరిపారు.

దేశప్రగతి ఎల్లప్పుడూ ఉత్తమ నిష్ఠలుగల వాయకత్వంమీద ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత నాయకులు భవిష్యన్నాయకుల్ని మంచి పౌరులుగా తయారుచేయాలి భవిష్యన్నాయకులకు కోవతాపాలు, సంకుచిత ఇష్టాలిష్టాలు లేకుండా దేశాన్ని తమను అంకితంచేసే స్ఫూర్తి అవసరం అలాంటివారు తయారు కాకుంటే దేశప్రగతి స్తంభించి పోతుందిఅని ఉపరాష్ట్రపతి హెచ్చరించారు సత్యం వద, ధర్మంచర అని ఆయన ఉద్బోధించారు ఆత్మశోధన చేసుకొని ఎలా అభివృద్ధికి రావాలో ఆలోచించుకోవలసిందిగా కూడా ఆయన దేశస్తుల్ని కోరారు నాయకులు కావలుచుకున్నవారు యీ పనిచేయాలని ఆయనఅన్నారు. దేశస్తులకు మానవతా దృష్టిని విశాల హృదయాన్ని కల్పించే విద్య కావాలన్నారు.

గత 59 సంవత్సరాలుగా విద్యార్థులతో తనకుగల పరిచయాన్ని డా॥ రాధాకృష్ణ ప్రస్తావించి ఒకప్పుడు టీచరుగా తాను విద్యార్థుల నుండి పాఠాలు నేర్చుకున్నానన్నారు. విద్యార్థులుకష్టనష్టాలు పరిస్థితులు వారి తనకు తెలుసుననీ ఇప్పటికీ ఢిల్లీ విశ్వవిద్యాలయ ఛాన్సెలర్‌గా తాను ఎప్పుడూ విద్యార్థుల్ని సమాన ఫాయిలో చూస్తాననీ పేర్కొన్నారు

ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

పాలిటెక్నిక్ ట్రస్టు అధ్యక్షుడు డా॥ మేళ్కోటే స్వాగతోపన్యాసమిస్తూ డా॥ రాధాకృష్ణన్‌ను ఋషిగా వర్ణించారు. విదేశాలలో భారత రాజకీయ సాంస్కృతిక రాయబారిగా ఇండియానుగూర్చి వారికి అవగాహన చేశారన్నారు.

విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ టి.ఎస్. రెడ్డి ఉపరాష్ట్రపతిని ప్రారంభోపన్యాసమివ్వాలిందిగా కోరారు.

రాఫిల్ టికెట్ల అమ్మకానికి ప్రారంభోత్సవం

ఈ ఉదయమే ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ హైద్రాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ టికెట్ల అమ్మకానికి కూడా ప్రారంభోత్సవం జరిపారు ఆయన మొదటి టికెట్టు కొన్నారు.

రాఫిల్ కమిటీ అధ్యక్షుడు రాష్ట్ర స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు యీ పథకాన్ని ప్రసంగిస్తూ అక్బరుఖాన్ (ఎం. పి-) ఉదారంగా ఇచ్చిన 50 వేల విరాళంతో యీపాలిటెక్నిక్ స్థాపించబడిందనీ రాష్ట్రపతి

(4 వ పేజీ చూడుడు)

జ్ఞానం, విత్తంసాధించడంలోతోడ్పడేదే విద్య

భావి భారతాభ్యున్నతి పట్ల డా॥ రాధాకృష్ణ విశ్వాసం

వివేకవర్ధనీ విద్యాసంస్థ స్వర్ణోత్సవ సప్తాహానికి ప్రారంభోత్సవం

[మా విలేఖరి] హైద్రాబాద్, అక్టోబర్ 10

"భారతదేశానికి ఉజ్జ్వల భవిష్యత్తుకలదని నాకు విశ్వాసం ఉంది. సంకుచిత ముతాతత్వాలుమాని స్వార్థత్యాగానికి పూనుకొని విశిష్టమయిన సేవాస్ఫూర్తితో శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానాన్ని ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని సమన్వయం చేసినడవాలి. అప్పుడే సుశాశ్వతమయిన ప్రపంచశాంతి లభ్యమౌతుంది" అని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ యీ సాయింత్రం వివేకవర్ధనీ విద్యాసంస్థ స్వర్ణోత్సవ సప్తాహాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

విజ్ఞానవివేకాలు. నిర్భీతి, ప్రేమ-యీమూడూ మన మత సంప్రదాయ ప్రత్యేకతలనీ ఈనాడు కావలసినది విజ్ఞాన వివేకాల సమన్వయమనీ డా॥ రాధాకృష్ణ స్పష్టపరిచారు.

సైన్స్‌కు, మతానికిమధ్యసామరస్యపూర్వకపోతే మానవజాతిని ఎదుర్కొనే సమస్యల్ని పరిష్కరించడం అసాధ్యమౌతుందని ఆయన అన్నారు. కేవలం శాస్త్రీయ సాంకేతిక ప్రగతి చాలదు ఇలా అభివృద్ధి చెందినఎన్నో దేశాలు నేడు ఎంతో ప్రక్షోభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు,

ఈనాటి యుగధర్మం గమనిస్తే మూడు ప్రధానాంశాలు కనిపిస్తాయి. ఆఫ్రేషియా నైతన్యం ఒకటి. సామ్యవాదరీతికి సమాజవ్యవస్థా పునర్నిర్మాణం మరోటి, శాస్త్రీయసాంకేతికరంగ ప్రగతిమూడోది. ఈ యుగవిశేషాల్ని గమనిస్తూ ప్రతివారూనడవాలనీ, విద్యాసంస్థలకు యిది మరీ ముఖ్యమనీ డా॥ రాధాకృష్ణ అన్నారు.

విద్యకు రెండు లక్ష్యాలు

విద్యకు రెండులక్ష్యాలుండాలి ఒకటి ఆర్థిక సాధన; ఇది జీవితం వెళ్ళదీయడానికి కుపకరించగలదు మరోటి విజ్ఞానదృష్టి దీనివల్లసంకుచిత తత్వం పోయి మానవతాదృష్టి విశాలమవుతుంది విజ్ఞానపరిశోధన మున్నగునూతనశోధనలు తమకు జ్ఞానంతోపాటు మిక్కిలి మైన శాస్త్రీయవిజ్ఞానం అవసరం అని ఆయన ఉద్బోధించారు.

మానవజాతిని పీడిస్తున్నఅనేక అనర్థాలనుండి బయటపడడానికి ప్రపంచం భారతదేశంవంకకే చూస్తున్నదని ఆయన అన్నారు. దేశప్రయోజనాలకు స్వార్థాన్ని తెగనాడి క్రమశిక్షణతో ప్రతివారూమెలగాలనిఆయనకోరారు.

వివేకవర్ధనీ విద్యాసమితి విద్యావిశ్వాసం ఇవ్వడమే కాక పలువురి స్వాతంత్ర్య వీరుల్ని తయారు చేయగలిగినందుకాయన ప్రశంసించారు.

సమలంకృతమైన వివేకవర్ధనీ హైస్కూలు ఆవరణలో యీసమావేశం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ఎం పీలు, మంత్రులు, ఇతర పెద్దలు. పౌరులు పదివేలమందివరకూ పోజరయ్యారు.

స్వర్ణోత్సవ సప్తాహసమితి అధ్యక్షుడు శ్రీ శ్రీధర వామన నాయక్ స్వాగతోపన్యాసమిచ్చారు శ్రీ పాటిని నివేదిక సమర్పించారు. సంస్కృతం, తెలుగు, మరాటీ, కన్నడ భాషలలో రాధాకృష్ణ పండితునికి పద్యోపహారాలు సమర్పింపబడినాయి.

కేరళ గవర్నర్ డా॥ రామకృష్ణరావు, పంజాబ్ గవర్నర్ గాడ్గిల్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ పద్మజా నాయుడు, ప్లానింగ్‌కమిషన్ సభ్యుడు శ్రీ వేదీ. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జత్తి ప్రభృతులు శుభసందేశాలు పంపారు.

వందేమాతరం గీతాలాపనతో ప్రారంభమయిన సమావేశం జనగణమన ఆలాపనతో ముగిసింది.

విదేశాలకుపంపే ప్రతినిధి వర్గాలలో ప్రాతినిధ్యం

రాష్ట్రాలకు తగినంత ఉండాలని కేంద్ర సాంస్కృతిక మంత్రికి మెమొరాండం

హైద్రాబాద్, అక్టోబరు 10

విదేశాలకు భారత ప్రభుత్వం పంపించే వివిధ సాంస్కృతిక ప్రతినిధి వర్గాలలో రాష్ట్రాలకు తగినంత ప్రాతినిధ్యాన్ని ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనమండలి యొక్క నలుగురు సభ్యులు కేంద్ర శాస్త్రీయ పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రికి ఒక మెమొరాండాన్ని సమర్పించారు. ఈ నలుగురు కౌన్సిల్ సభ్యులూ ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి ఎన్నికయినవారే వీరి పేర్లు:- జి. రంగారావు నాయుడు, కాళోజి నారాయణరావు. కె మనోహరరావు, డి. వి సుబ్బశాస్త్రి. ప్రస్తుతం భాషారాష్ట్రాలుగా పునర్ నిర్మాణపబడినందున విదేశాలకుపంపే సాంస్కృతిక ప్రతినిధి వర్గాలలో అన్ని భాషా సాంప్రదాయాలు కలవారికి ప్రాతినిధ్యం ఉండటం తగునని వీరు సమర్పించిన మెమొరాండంలో అభిప్రాయపడినారు.

ఇంకా దీనిలో వీరు కళాశాలలు పాఠశాలలకై సాధారణవిద్యా పథకాన్ని నిర్బంధంచేయాలని 16 ఎమ్ ఎమ్ విద్యా విషయక చిత్రాల నిర్మింపచేయాలని చారిత్రక పారిశ్రామిక ప్రాధాన్యంగల స్థలాలకు విద్యార్థుల యాత్రల ఏర్పరచాలని కోరారు.

కంకిపాడులో అస్పృశ్యతా నివారణ ప్రచారము

కంకిపాడు, అక్టోబర్ 10

కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘము వారి ఆధ్వర్యమున జెనిక్‌స్కూలుఆవరణలో అస్పృశ్యతానివారణ గురించి పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ టి. రామకోటయ్యగారిఅధ్యక్షతనఈమధ్య గొప్ప బహిరంగసభ జరిగెను.

ఆం. ప్ర. హ. సే సంఘ కార్యదర్శి శ్రీ ఊటుకూరి నరసింహారావుగారు సభలో అస్పృశ్యత హిందూ ధర్మమునకు మానవత్వమునకు కళంకదాయకమనియూ, స్వతంత్ర భారతదేశంలో బుద్ధుడు. గాంధీ పుట్టిపెరిగి విశ్వశాంతికి మార్గములు చూపిన దేశంలో అంటుదోషం పాటించుట తుంతవ్యము కాదనియు స్వరాజ్యం వచ్చిందనే పూర్ణ విశ్వాసం పేదవారికి హరిజనులకు కలిగేటట్టు క్రియాత్మకంగా బాధ్యతతో సవర్ణులందరూ పనిచేయవలెనని ఉపన్యసించిరి.

హరిజన బాల బాలికలకు పలకలు, బట్టలు హరిజన సేవక్ సంఘము తరఫున పంచబడెను.

శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో హరిజన ప్రవేశము గావింపబడిన తరువాత సమష్టి విందు జరిగెను.

మా తగ్గింపు అమ్మకము నుండి

స్ఫూర్తి లాభము పొందండి.

ధరలు కనిష్ట పరిమితికి తగ్గింపబడినవి.

అందమైన చీరెలు, సూటింగుల వెంటనే ఎన్నుకోండి:

ఫ్యాయస్

(A. A) పార్కులేన్, సికింద్రాబాద్. (ఫోన్: 6258)

ఆకాశవాణి

హైదరాబాదు కేంద్రం

అదనపు కార్యక్రమాలు

హైదరాబాద్, అక్టోబరు 10

హైదరాబాదులో 2 వ ట్రాన్సమీటర్ పెట్టిన ఫలితంగా ప్రసార వేళలు, కార్యక్రమాలలో శ్రోతల సౌకర్యార్థం కొన్ని మార్పులు ఇటీవల చేయబడినవి. వాని వివరాలు ఈ దిగువ ఇవ్వబడుచున్నవి: మొదటి ప్రసారం 6–30 నుండి 8-45 వరకు, ఆదివారం మాత్రం 9–30 వరకు. కొత్తగా చేర్చబడిన ప్రత్యేక కార్యక్రమాల వివరాలు:-

సంగీతం:- సంగీత ప్రసారాలకాలం మొత్తంమీద హెచ్చింది. కర్నాటక సంగీత పాఠాలు రెండుభాగాలుగా విభజించబడినవి శని, ఆది, సోమ వారాలలో ప్రారంభకులకు మంగళ, బుధ, గురువారాలలో అభివృద్ధి పొందినవారికి వీటిసమయం ఉ॥7-45 ఈపాఠాలు వాణిలో ప్రకటిత మవుతవి. ప్రతిరోజు ఉ॥ 8-41 గంటలకు "భక్తిరంజని" ప్రతిశనివారం రాత్రి 8-15 గంటలకు జానపద గేయాలు, ఆదివారాలలో సా॥ 7–30 గంటలకు శనివారాలలో సా॥ 7 45 గంటలకు తెలుగు సినిమా పాటలు, శనివారాలలో రాత్రి 8-45 గంటలకు ఆదివారం మధ్యాహ్నం 12-30 లకు హిందీ సినిమాపాటలు, శ్రోతలకు కోరిన పాటలు గురువారములలో రాత్రి 8 గంటలకు ఉంటాయి. ఇవన్నీ హైదరాబాద్ ఎ బి లనుండివినవచ్చు.

తెలుగు నాటికలు:–శుక్రవారాలు 15 నిమిషాలు నాటికలు రాత్రి 9-15 గంటలకు శనివారాలు 15 నిమిషాలు హాస్యవల్లరి రాత్రి 9-15 గంటలకు. వీటిని హైదరాబాదునుండిమాత్రమే వినవచ్చు.

మహిళల కార్యక్రమం:- సోమ, బుధ, శనివారాలలో హైదరాబాద్ ఎ బి ల నుండి మధ్యాహ్నం 1–00 1-30 ల మధ్య మహిళలకు తెలుగులో కార్యక్రమాలు ఉర్దూలో గురువారాల్లో మధ్యాహ్నం 1 గంటలకు. హిందీలో శుక్రవారాల్లో మ. 1 గంటలకు. ఇవి హైదరాబాదు ఎ నుండి మాత్రమే.

బాల బాలికలకు:- శనివారాల్లో– బొమ్మరిల్లు విజయవాడనుండి రిలే– మ. 2గం. ఆదివారాల్లో బాలానందం ఉ 8-30, ఆదివారాల్లో బాలవినోదం మ.2గం. (ఎ,బి ల నుండి వినవచ్చు.)

హిందీలో ఆదివారాల్లో ఉ.9గంటలకు హిందీ,ఉర్దూ బాలకార్యక్రమాలు ఎ నుండి వినవచ్చు.

సంస్కృత కార్యక్రమాలు:- ప్రతిశైలా చివరి మంగళ వారంరాత్రి 7-20కు ఎ,బి,ల నుండి.

మేజర్ కార్యక్రమాలు:- సంస్కృతము, తెలుగు, సంగీతంలో మేజర్ కార్యక్రమాలు ఎ బి లనుండి 45 నిమిషాలు ప్రసారమవుతవి

కష్టించి పనిచేస్తే అన్ని సమస్యల పరిష్కారం

గొరెగె నూరులో పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తూ వ్యవసాయమంత్రి ప్రసంగం

హైదరాబాద్, అక్టో 10

జమ్మల మడుగు జిల్లాకులోని గొరెగ నూరులో ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, ప్రజలు కష్టించి పని చేసి అధికోత్పత్తి సాధిస్తే అన్ని సమస్యలు పరిష్కార మవుతవని సూచించారు. పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి మంత్రిగారికి స్వాగత వత్రం సమర్పించారు. రాయచోటి శాసన సభ్యుడు శ్రీ ఆదినారాయణ రెడ్డిగారు సభాధ్యక్షత వహించారు. స్థానికాభివృద్ధి కార్యక్రమాలక్రింద యీ భవనం నిర్మించబడింది. శ్రీ శీతారామయ్య, యం.యల్.సి, శ్రీ కె-వి- కొండారెడ్డి అడ్వొకేట్, శ్రీ యం. రామసింగ్, జిల్లా ప్లానింగ్ ఆఫీసరు, ప్రభృతులు ప్రసంగించారు.

మంత్రిగారు మాట్లాడుతూ, ఆ ప్రాంతం వెనుకబడినదనే విషయం ప్రస్తావించి, పంపు సెట్ల ఏర్పాటుకు, బుల్ డోజర్లు ప్రవేశ పెట్టటానికి, రిజర్వాయర్లు నిర్మించటానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని హామీ యిచ్చారు. అధికార్లతో సహకరించి ఎక్కువగా పాఠశాలలు ఆసుపత్రులు, రోడ్లు,పార్కులు వగైరా సౌకర్యాలు సమకూర్చుకోవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పులిని చంపితే బహుమతి

హైదరాబాద్, అక్టో 10

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకా అయినూలు గ్రామ పరిసరాల్లోని పులిని చంపితే రు 25 లు బహుమానం యివ్వబడుతుందని అటవీ శాఖ ఛీఫ్ ఇనస్పెక్టరు ప్రకటించారు. చంపిన 8 నెలలలో తిరిగి అక్కడ పులివలన మరణాలు జరుగరాదు. పులి చర్మం తెచ్చి చూపాలి. అది ప్రభుత్వ ఆస్తిగా పరిగణించబడుతుంది

విళంబి సం॥ భాద్రపద బ॥ త్రయోదశి ఉ 9-33 ఉపరి చతుర్దశి తె 6-4 ఉత్తర రా॥1.27ఉ.వ.10-30 ము:11-55వరకు (శాలివాహన శకము: 19-7-1880) 1958 అక్టోబర్ 11 శనివారము.

విశ్వకల్యాణం

"మానవుని కార్యకలాపాలు మానవునితో నే మొదలవుతాయి. కనుక సర్వమానవ హితాన్ని సాధించడానికి మనం ప్రత్యక్షంగా పని చేయవచ్చును. దానిలోనుండే దైవకృప వల్ల సర్వ భూత హితం సిద్ధిస్తోంది. ఇది ప్రతి నవయువకునకు నవోత్సాహాన్ని ప్రసాదించే ఉత్తమ లక్ష్యం".

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 అక్టోబర్ 11 శనివారము

ఆర్షశాఖ సలహాసంఘ సమావేశము

మొన్న ప్రొద్దున హైదరాబాదు నగరములో భారతప్రభుత్వ ఆర్షశాఖ సలహాసంఘ సమావేశము జరిగినది. ఈ సలహా సంఘ సమావేశము హైదరాబాదు నగరములో జరుగుట ఇదియే ప్రథమ పర్యాయము. బహుశా దక్షిణ దేశములోకూడ ఇదియే మొదటి సమావేశమేమో!. ఈవిధముగా ఆర్షశాఖ సలహాసంఘ సమావేశము హైదరాబాదు నగరములో జరుగుట సంతోషకరమైన సంగతి. కీర్తిశేషులైన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌గారు యీ సలహా సంఘ సమావేశములపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించెడివారు. వారి శ్రద్ధాసక్తులే, యీ సలహా సంఘము గత సంవత్సరాలలో గావించిన కృషికి ప్రధాన కారణమని చెప్పవచ్చును. మహా మేధావి, బహుభాషా పండితుడు, విద్వాంసులలో అగ్రగణ్యుడు, త్యాగమూర్తియైన దేశ నాయకుడునగు మౌలానా సాహెబ్ లేని లోటు యీసారి యీ సమావేశాలలో ప్రస్ఫుటముగా కనుపించినది. ఈ లోటు భర్తీ చేయగలిగినది కాదు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయున్ కబీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని పురాతత్వ వస్తుసంపదను గూర్చి ప్రస్తావించినారు ఆంధ్ర ప్రదేశ్‌లోని సున్నపురాతి గుహలు, శిలాయుగమునాటి నిర్మాణములకు నిదర్శనములైయున్నవి. శాతవాహన, ఇక్ష్వాకు, చాళుక్య పరిపాలకుల కాలమునాటి చారిత్రిక ప్రాధాన్యత గల వస్తు సముదాయము నాగార్జునకొండ ప్రాంతమున ఒకటే చోటునందు లభించుచున్నదని తెలిపినారు. ఈ విధముగా ఒకటేచోటు, యీ చారిత్రక వస్తుసముదాయము లభించగల ప్రదేశాలు మన దేశములో మరేమియును లేవని కూడ శ్రీ కబీరుగారు యీ సందర్భమున తెలిపియున్నారు. నాగార్జున సాగర నిర్మాణమునకు శంకుస్థాపన గావించిన సందర్భమున భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ యీ ప్రాంతములోని చారిత్రిక సముదాయమునంతయును సేకరించి, వస్తుప్రదర్శనశాలలో చేర్చవలెననియు, అది ముఖ్యమైన కర్తవ్యముగా భావించవలెననియు, నాగార్జున సాగర నిర్మాణము యీ పనికి అంతరాయము కలిగించగూడదనియు హెచ్చరించియున్నారు. కొండాపురము మొదలైన ప్రదేశాలలో చరిత్రకు అందని కాలమునాటి నాగరికతను, సంస్కృతిని తెలుసుకొను అవకాశాలు ఉన్నవి.

శ్రీ కబీరుగారు తమ ఉపన్యాసములో మన దేశములోని కొన్ని విశ్వవిద్యాలయాలు చారిత్రక వస్తు సేకరణకు యేవిధముగా సహకరించుచున్నవో వివరించియున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు విశ్వవిద్యాలయాలు కలవు. ఆంధ్రప్రదేశ్‌లో సేకరించవలసిన చారిత్రిక వస్తుసముదాయము అపారముగా కలదు. ఈ వస్తు సముదాయమును సేకరించుటకొరకు యీ మూడు విశ్వవిద్యాలయాలు సహకరించి కృషి చేయగలవని ఆశించుచున్నాము.

మన దేశములోని కట్టడాలు, రెండు తరగతులుగా ప్రస్తుతము విభజింపబడియున్నవి. అవి కేంద్ర ఆర్షశాఖకు అధీనములోనున్న కట్టడాలు, మరియు రాష్ట్ర ఆర్షశాఖకు అధీనములోనున్న కట్టడాలు- కేంద్ర అధీనములోనున్న కట్టడాలలో అన్నింటినిగూర్చి సమానముగా శ్రద్ధ వహించుట జరుగుట లేదని తెలియుచున్నది. కొన్ని కట్టడాలను గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి, కొన్ని కట్టడాలను గూర్చి ప్రత్యేక శ్రద్ధ వహించుట జరుగుట లేదని తెలియుచున్నది. ఈ విషయమై పరిశీలన గావించి, కొన్ని కట్టడాలు విస్మరించబడెడు పరిస్థితి నివారింపబడగలదని ఆశించుచున్నాము.

కొన్ని రాష్ట్రాలకు మన దేశములో ఆర్షశాఖలు లేవు. ఆంధ్రప్రదేశ్‌కు ఆర్కియాలజి శాఖయొకటికలదు ఇది పూర్వపు హైదరాబాదు రాష్ట్ర పరిపాలననుండి సంక్రమించిన వారసత్వము. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము యేర్పడిన తరువాత యీ శాఖ క్రొనసాగింపబడుచున్నది. కాని పని మాత్రము తగినంతగా జరుగుచున్నట్లు కానరాదు బహుశా ఆర్థిక లోపమే యిందుకు కారణమైయుండవచ్చును. ఆంధ్రప్రదేశ్ శాఖలో ఆర్కియాలజీ శాఖకు తగినంత ద్రవ్యము కేటాయించబడుచున్నట్లు కానరాదు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక నిర్మాణాలు విస్మరింపబడి, చాల హీనస్థితిలోనున్నవి. అనేక ప్రదేశాలలో తగిన పోషణ మరియు రక్షణలేక చారిత్రిక వస్తుసముదాయము మరియు నిర్మాణాలు నామమాత్రావశిష్టములుగానుండి, త్వరలో అంతరించగల ప్రమాదమునెదుర్కొనుచున్నవి. కొలనుపాకలోని దేవాలయాలు, రామప్ప వద్ద గణపురము దేవాలయాలు మొదలైనవి పశువులకు కొట్టములుగా ఉపయుక్తములగుచున్న నిదర్శనాలు కనుపించుచున్నవి. ఇది చాల శోచనీయము. భారతదేశ చరిత్రకు ఉపయుక్తము కాగల చారిత్రిక వస్తుసేకరణనుగూర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తగిన శ్రద్ధ వహించుట మిక్కిలి అవసరమైయున్నది. చారిత్రక శిథిలాలను చక్కగా కాపాడి, తగు మరమ్మతులను అప్పుడప్పుడు గావించుట మిక్కిలి అవసరమైయున్నది. కేంద్ర ఆర్షశాఖ సలహాసంఘ సమావేశాలు ఇందుకు తగిన వాతావరణమును నిర్మించగలవని ఆశించుచున్నాము.

భారత దేశపు పూర్వ చారిత్రక సంస్కృతి

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన పరిశోధనల ఫలితంగా బయల్పడ్డ కొత్త విశేషాలు

హైదరాబాద్, అక్టోబర్ 10

భారత చరిత్రలో యింతవరకూ అజ్ఞాతంగావున్న కొన్ని ఘట్టాలను గురించిననూతన విశేషాలు1957-58వ సంవత్సరంలో జరిగిన పురావస్తుశాఖ త్రవ్వకాలవల్ల. పరిశోధనలవల్ల వెల్లడయ్యాయి. భావి చరిత్రకారులకూ, పురావస్తు శాస్త్రవేత్తలకూ యీవిశేషాలు చాలా ఉపయోగకరంగా వుంటాయి.

నిన్న ఇక్కడ జరిగిన కేంద్రపురావస్తుశాఖ పనితీరు సంఘం సమావేశానికి 1957-58 వ సంవత్సరంలో పురావస్తుశాఖ కార్యక్రమ నివేదికను ఆశాఖ డైరెక్టరుజనరలు అందచేశారు.

కేంద్ర పురావస్తుశాఖ 1954 వ సంవత్సరంలో ప్రారంభించిన ప్రచురణల పరంపరలో యిది అయిదవది. నిరుడు దేశవ్యాప్తంగా జరిగిన పురావస్తుశాఖ పరిశోధన యీ నివేదికలో సమగ్రంగా సమీక్షించబడినది.

చరిత్రకెక్కని ప్రాచీన కాలపు విశేషాలను తెలుసుకోవడానికి జరిగిన పరిశోధనలలో గత కొద్ది సంవత్సరాలలోనూ చెప్పుకోదగిన పురోగతి సాధించారని యీనివేదికలోవుంది. వింధ్యపీఠభూమిలోని నదీలోయలలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని సున్నపురాయి గుహల్లోనూ, పంజాబు నదుల ఉత్తర మండలంలోనూ, తమిళనాడులోని కొన్ని భాగాలలోనూ జరిగిన పరిశోధనలు చరిత్రకారులకు ఎంతో ఉపయోగించగలవు. భారతదేశపు తొలి సంస్కృతుల క్రమావళి ఒకటి తయారుచేయడానికి గూడా యివి ఉపయోగిస్తాయి.

సింధు నాగరికత యేఒక్క ప్రాంతానికి చెందినదికాదనీ. భారతదేశం చాలా ప్రాంతాలకు విస్తరించిందనీ యిప్పుడు మరింతస్పష్టంగా తెలుస్తోంది.

లోథాల్ త్రవ్వకాలవల్ల హరప్పా సంస్కృతి విస్తరించిన ప్రాంతపుదక్షిణ సరిహద్దు బయల్పడింది. ఆ సంస్కృతి దక్షిణదిశలో నర్మదా, తపతీ నదుల మధ్య బ్రోచ్, సూరత్‌లవరకూను, తూర్పు దిక్కున యమునానదికి ఉపనది అయిన హిందన్ నది తూర్పుఒడ్డు వరకూనూవిస్తరించిందనిత్రవ్వకాలవల్ల తెలిసింది.

ఈప్రాంతాలలో నివసించే ప్రజలు సింధు ప్రాంతానికి చాలా దూరంలో వున్నప్పటికీ. పట్టణాలను నిర్మించుకోవడంలోనూ, ప్రజారోగ్య రక్షణలోనూ మొహంజోదారో, హరప్పా సంప్రదాయాలనే పాటించడం గమనార్హం.

ఉజ్జయినివద్ద జరిగిన పరిశోధనల వల్ల ఆప్రాంతంలో వర్ధిల్లిన పరిశ్రమలూ, నాటిరక్షణ వ్యవస్థ స్వరూపం స్వభావాలూ తేటతెల్లమయాయి.

ఢిల్లీలోనూ, ఢిల్లీ చుట్టుపట్లగల లాల్‌కోట్, కీలాయ్, విధారా శిథిలాలనుగురించి ప్రత్యేకంగాపేర్కొనాలి ఈశిథిలాలువాటి పట్టణ నిర్మాణ పద్ధతులనూ, కోటలనిర్మాణపుతీరునూ తెలియజేస్తున్నాయి.

గంగా మైదానంలోని ప్రాంతాలలో కౌశాంబీ ప్రత్యేకత ఒకటిపుంది. ఆప్రాంతంలో 40 అడుగుల ఎత్తయిన యిటుకలగోడ నిర్మించబడినట్లు సాక్ష్యం దొరికింది. రక్షణనిమిత్తం ఆగోడను నిర్మించారు. భారతదేశములో యింతవరకూ త్రవ్వకాలు సాగిన ప్రాంతాలలో యింతఎత్తయిన గోడను నిర్మించినట్లుతార్కాణాలేమీ లేవు

వైశాలీవద్ద త్రవ్వకాలలో ఒక స్తూపం శిథిలాలు కనిపించాయి. అది మౌర్య కాలానికి పూర్వంనాటిది. బుద్ధ నిర్యాణానంతరం ఆయన అవశేషాలపై సంప్రదాయ సిద్ధమైన వద్ధతులలో నిర్మించిన యెనిమిది స్థూపాలలో ఇది ఒకటని ఆపరిశోధకుడు పేర్కొన్నారు.

ప్రస్తుతం వారణాసిపున్న ప్రాంతాన్ని పూర్వం రాజఘాట్ అని పిలిచేవారు. ఆ ప్రాంతంలోకూడా కొన్ని శిథిలాలు దొరికాయి. ఉత్తర హిందూస్థాన చరిత్రలో నలటిలోహ పాత్రల కాలంనుంచి మధ్యయుగంనాటివరకూ ఆ శిథిలాలు చెందినవని తెలుస్తోంది కలకత్తాకు సమీపానవున్న చంద్రకేతుఘడ్‌వద్ద మౌర్యకాలానికీ, ఆ తరువాత కాలానికీ చెందిన కొన్ని శిథిలాలు బయటపడ్డాయి. వాటిలో గుప్తకాలంనాటి దేవాలయ మొకటి దానిని ప్లాను ప్రకారం కట్టారు

ఇంతవరకూ బౌద్ధ శిథిలాలకేప్రసిద్ధిగాంచిన నాగార్జునకొండ ప్రాముఖ్యానికి యింకా అదనంగా మరికొన్ని కారణాలున్నాయనికూడా యిప్పుడుతెలుస్తోంది. పాతరాతి యుగంనుంచి మధ్యయుగపు కాలంవరకూ అక్కడజనులు నివసించినట్లు దృష్టాంతాలు కనుపించాయి. ప్రాచీన శిలాయుగాన్నీ, కొత్తరాతి యుగాన్నీ, తామ్రయుగాన్నీ, రాతనిరాళ్ళ సమాధుల నిర్మాణయుగాన్నీకూడా ఆ ప్రాంతపు ప్రజలు చూశారు. చరిత్రకు తెలిసిన శాతవాహన ఇక్ష్వాకు, చాళుక్య రాజుల పాలననూ, ఆ తరువాతి రాజుల పాలననూకూడా వారు అనుభవించారు. కొత్తరాతి యుగానికి చెందిన, రాతనిరాళ్ళతో నిర్మించిన శ్మశాన వాటికలూ, తమ కోటలముందు ఇక్ష్వాకు రాజులునిర్మించుకున్నరక్షణకుడ్యాలూ యీ ఏడాదిసాగిన పరిశోధనలవల్ల బయటపడ్డాయి. బౌద్ధ, బ్రాహ్మణ మతాలుకూడా బయటపడ్డాయి.

నాగార్జున కొండకు ఎదురుగా, కృష్ణానదికి అవతలిఒడ్డున యెల్లేశ్వరం వద్ద మధ్యయుగపు దేవాలయశిథిలాలు దొరికాయి.

ఒరిస్సాలోరత్నగిరివద్ద జరిగినత్రవ్వకాలలో గుప్తకాలంనాటి ఒక స్తూపపు శిథిలాలు కనిపించాయి.

అజంతాకు సమీపాన ఎలిట్‌పూరా వద్ద మరికొన్ని శిల్పాలు బయటపడ్డాయి. సుంగాప్లాస్టిక్ కళలోనాటికి ప్రముఖ స్థానంవుంది వీటికితోడు యీ ఏడాది పాతరాతి యుగం నాటినుంచి ఇటీవలి కాలంవరకూ చెందిన మరికొన్ని శిథిలాలుకూడా దొరికాయి. శాసనాలూ, నాణెములూ కూడా బయటపడ్డాయి.

పురావస్తుశాఖ, విశ్వవిద్యాలయాలూ, తదితర విజ్ఞాన సంస్థలూ ఈ పరిశోధనలు సాగించడంలో సన్నిహిత సహకారంతో పని చేశాయని కూడా యీ నివేదికలో పేర్కొన్నారు.

కొత్తగా దొరికిన కొత్తశాసనాలను గురించి మ్యూజియముల నిర్వహణను గురించీ, స్మారక చిహ్నాలనూ, పురావస్తుశాఖ ప్రదర్శన శాలలనూ భద్రపరచడాన్ని గురించి, ఈశాఖకుచెందిన రసాయన విభాగపు పనిని గురించి కూడా యీ నివేదిక సమీక్షించింది.

ఆబ్కారీకంట్రాక్టర్ల 77 రిట్ పిటీషన్లు

హైకోర్టులో కొట్టివేత

హైదరాబాద్, అక్టో 10

ప్రధానన్యాయమూర్తి పి చంద్రారెడ్డి జస్టిస్ కృష్ణారావుగారలతో కూడుకొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి తెలంగాణాప్రాంతపు పలువురు ఆబ్కారీకాంట్రాక్టర్లుపెట్టుకొన్న 77 రిట్ పిటిషన్‌ల నిన్నకొట్టివేశారు. హైదరాబాద్ ఆబ్కారీ చట్టములోని రూల్ 9 (8) ను పిటిషనర్లు ఛాలెంజి చేశారు.

చెట్లను అక్రమంగా గీసినందువల్ల పైచట్టపు నిబంధనల బట్టి ఆబ్కారీ కాంట్రాక్టర్లపై జరిమానాలు విధించబడినవి. దీనిపై ఆబ్కారీ శాఖ అధికారులకు జరిమానాల విధించే హక్కు ఈ చట్టంలో నిర్దేశించబడలేదని ప్రభుత్వం అక్రమంగా వారికి అట్టి అధికారాన్ని ఇచ్చినదని పిటిషనర్ల వాదన అయిఉన్నది. దీనిని న్యాయమూర్తులు అంగీకరించలేదు.

భారత శాస్త్రంలో ఉన్నత శిక్షణ

పశ్చిమ జర్మనీ స్కూలరు మిప్పులు

న్యూఢిల్లీ, అక్టో 10

పశ్చిమ జర్మనీలో భారత శాస్త్రములో ఉన్నత విద్యాభ్యాసానికి 1957–58 వ సంవత్సరపు హాంబర్గు స్కూలరు మిప్పు పథకం క్రింద అలహాబాదు విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ తిలక్ రాజ్ ఛోప్రా నూ. 1958-59 వ సంవత్సరపు జర్మన్ అకడమిక్ ఎక్స్ఛేంజి సర్వీసు అవార్డుల పథకం క్రింద ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ ప్రీతమ్‌లాల్ అనే జానూ ఎన్నుకున్నట్లు భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

రాజా నాట్యమండలి

పోరంకి, అక్టోబరు 10

శ్రీరాజా నాట్యమండలి సర్వసభ్య సమావేశము శ్రీ తలశిల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగినది.

అభ్యుదయ రచయితలైన శ్రీవాసిరెడ్డి భాస్కరరావు, కొప్పరపు సుబ్బారావు, రెంటాల గోపాలకృష్ణ, భమిడిపాటి కామేశ్వరరావుగార్ల మరణాలకు గాఢమైన సంతాపము తెలుపడమైనది.

తదుపరి శ్రీ తలశిల వెంకటేశ్వరరావు అధ్యక్షులుగాను, శాతినేని కొండయ్య కార్యదర్శిగాను,పిల్లవెంకటేశ్వరరావు, కర్లపూడి వెంకటేశ్వరరావు, చందా సుబ్బారావుగార్లతో కూడిన కార్యవర్గమును ఎన్నుకోవడమైనది అభ్యుదయ కరమైన సాంఘిక నాటకములను తీసికొని నాటక, కళాభివృద్ధికి శీఘ్రముగా కృషి చేయవలయునని తీర్మానించడమైనది.

నవంబర్ 17 నుండి లోకసభ సెషన్

న్యూఢిల్లీ, అక్టో 10

ఈమారు లోకసభ సెషన్ నవంబర్ 17వ తేదీన ప్రారంభం అవుతుందని నేడిక్కడ ప్రకటించబడింది.

[యు-పి-ఐ]

మీరాలం చెర్వువద్దకు 'జూ' తరలింపు

ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలోఉంది

హైదరాబాద్, అక్టోబరు 10

పబ్లిక్ గార్డెన్సులోని జంతుప్రదర్శనాలయం (జూ)నుదీనికై ప్రత్యేకంగా నిర్ణయించబడిన నగరానికి ఆరుమైళ్ళ దూరంలోగల మీర్ ఆలం చెర్వుప్రక్కన గల చోటకు తరలించాలనే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతంపరిశీలిస్తున్నది. అక్కడ రు. 40 లక్షల ఖర్చుతో యాత్రికుల్ని ఆకర్షించే విధంగా 'జూ' మరియు పార్కుల్ని నెలకొల్పాలనే ప్రతిపాదనఉన్నది.

ఈపథకాన్ని భారతప్రభుత్వంవన్యజీవన బోర్డు ఆమోదించినది. సందర్శకులకు అన్నిసౌకర్యాలతోబాటు యీ "జూ"ను ఏర్పాటుచేయిడానికయ్యే ఖర్చునంతా భారతప్రభుత్వమే భరిస్తుంది. ఈ "జూ" తోటల పరిపోషణకయ్యే రు. 8 లక్షల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. అయితే గేటు ఫీజు, జంతువులు, మొక్కల అమ్మకం మున్నగు వాటిద్వారా యీమొత్తం రాబట్టబడగలదు మద్రాసు, మైసూరు మున్నగు చోట్లగల జంతుప్రదర్శనాలయాలలో అట్టి గేటుఫీజుపద్ధతిఉన్నది.

దీని మోడల్ ప్రణాళిక ఢిల్లీలోని "జూ" పద్ధతిలో రూపొందించబడును. ఈసందర్భంలో రాష్ట్ర ప్రభుత్వంనియమించిన కమిటీలో అడవుల ఛీఫ్ కన్సర్వేటర్ శ్రీ దౌలత్‌రాయ్, ఛీఫ్ టౌన్ ప్లానర్ శ్రీ ఫియాజుద్దీన్, వాటర్ వర్క్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ లోగ్గాంకర్, పబ్లిక్ గార్డెన్సుసూపరింటెండెంట్ శ్రీ ఎం. ఏ ఆజీల్, ఫిషరీస్ డైరెక్టర్ శ్రీ భగవాన్ దాస్ ఉన్నారు. వీరు ఢిల్లీలోని వన్య జీవన బోర్డు సభ్యుల్ని, అధికారుల్ని కలసి "జూ"తరలింపు సమస్యల్ని చర్చించారు

సందర్శకులసంఖ్య పెరగడం, పబ్లిక్ గార్డెన్సులో వాతావరణంగొడవగా ఉండటం యీమార్పిడిసంకల్పానికి కారణాలు. అదీగాకజంతువులకు ఎక్కువ స్వేచ్ఛయిస్తూపర్యాటుచేయాలని సంకల్పించబడింది.

మీర్ ఆలంచెర్వు సమీపంలోని 800 ఎకరాల భూమిని దీనికై రాష్ట్రప్రభుత్వం స్వాధీనపర్చుకొన్నది. రు. 28 లక్షల ప్రారంభవ్యయంతో అక్కడ అందమైన పిక్నిక్ పార్కులు, ఫౌంటెన్లు ఏర్పాటు చేయబడుతాయి. నగరంనుండి 'జూ'కు ఒక బస్ సర్వీసు ఏర్పాటవుతుంది. జంతువుల ఫీట్సును కూడ సందర్శకులుచూసేందుకుథియేటర్ నిర్మించబడుతుంది. ఎలక్ట్రిక్ సైకుఉంటాయి. టికెట్‌తోనే 'జూ'లో ప్రవేశంవుంటుంది.

జంతువులకు అడవివాతావరణం ఉండేటట్లు యీ 'జూ' నిర్మించబడుతుంది.

ప్రస్తుత పబ్లిక్‌గార్డెన్సులోని 'జూ'లో రెండేసింహాలు, 8 బెబ్బులులు, యితరజంతువులు ఉన్నవి.

జంటనగరాలలో ధాన్యపు మార్కెట్ల మూసివేత

ముఖ్యమంత్రితో చర్చించుటకు రైస్‌మిల్లర్ల ప్రతినిధుల రాక

హైద్రాబాదు, అక్టో 10

హైద్రాబాదు,సికింద్రాబాదు జంటనగరాలలోని ప్రధాన ధాన్యపు మార్కెట్లు సర్కార్ జిల్లాలలో కేంద్ర అధికారులు అనుసరించిన ధాన్య సేకరణ విధానానికి నిరసనగా మూసివేయ బడినవి. కేంద్ర అమ్మకం పన్ను మరియు సాధారణ అమ్మకం పన్ను మదింపు విషయమై రైస్ మిల్లర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి గూడా ఈ విధంగా నిరసన వ్యక్తీకరింప బడినది. ఆంధ్రలోని మిల్లర్ ప్రతినిధులు నేడు ఇక్కడికి ముఖ్యమంత్రితోను వ్యవసాయ మంత్రితోను తమ ఇబ్బందులగూర్చి చర్చించుటకు వచ్చారు ఆంధ్రప్రాంతములో బియ్యపుమిల్లుల మూసివేతవల్ల బియ్యంధరలు పెరిగి ఆహార పరిస్థితులు క్లిష్టమవుతుండటం ప్రతికూల పాతకులు ఎరుగుదురు.

.....

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుకు శ్రద్ధాంజలి

హైద్రాబాద్,అక్టోబర్ 10

ఇటీవలదక్షిణభారత హిందీప్రచార సభ హైదరాబాదు, హైదరాబాదు కార్యాలయ భవనమందు శ్రీగిడుగు వెంకటరామమూర్తి గారి అధ్యక్షతన శ్రీ ఉన్నవలక్ష్మీనారాయణ పంతులు గారి మృతిసందర్భమున సంతాప సభ జరిగినది.

శ్రీఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు ఇట్లు ఉపన్యసించిరి. "శ్రీలక్ష్మీనారాయణ పంతులు గారు తిక్కన అను నవలను పూర్తి చేయకపోవుట చాలా విచారకరమైన విషయం. నేను ఈ మధ్య హరిపద్దకు వెళ్ళినప్పుడు శీఘ్రలిపి– ముద్రాలేఖకుని తమవద్దకు పంపెదను వారిసహాయంతో త్వరగా తిక్కన నవలను పూర్తి చేయవలసినదిగా"కోరినాను-అందుకువారుశాముస్వదస్తూరితోవ్రాసెదమనియు ఇలాంటివిచెప్పి వ్రాయించుట కుదరదనిరి

శ్రీ లక్ష్మీనారాయణ పంతులు గారిది గుంటూరుకు 14–15 మైళ్ళ దూరంలోఉన్నటువంటి,వారిపూర్వీకులందరి నివాసస్థానమైనట్టి ఉన్నవలను గ్రామం, 5–6 సంవత్సరముల బాల్యం ఆగ్రామములోనే గడచినది. తదుపరి వారిమేనమామల ఊరగు వేములూరుకు వెళ్ళినారు.

వారు సంఘసంస్కరణోద్యమంలో పాల్గొని వారనుభవించిన కష్టాలను గూర్చి నుడివిరి. ఇంకా ఇలా అన్నారు:

"గాంధీగారి అడుగుజాడల్లో నడచేవారు. గాంధీమహాత్మునిచే ప్రచురింపబడు యంగ్ ఇండియాపత్రికను వారు 4-5సార్లయినను చదివి మననంచేసుకొనేవారు. పంతులుగారుసాంఘిక సంస్కర్తలేగాకభాషలోను, రాజకీయములలోను గొప్ప మార్పులను తెచ్చినారు". మాలపల్లి గ్రంథము కేవలము ఆదర్శప్రాయమైననవల. ఆధ్యాత్మిక, సాంఘిక, రాజకీయ, ధార్మికాది విషయములువివులంగా ఆనవలలో పొందుపరచినారు.

శ్రీ పోతరాజు సీతారామారావుగారు ఇలాఅన్నారు: వారి(మానసిక) యోగశక్తి గొప్పది. ఇతరుల జబ్బులను, బాధలనుగూడా నివారణ చేసి ఆ బాధలను ఆయనఅనుభవించేవారు. తమ ఆరోగ్యమునుగూడలెక్కచేయక యోగశక్తిచే వ్యాధి పీడితుల బాధలను నివారణచేసేవారు. నాకుఅస్థమా వ్యాధి ఉండేది అదివారి యోగశక్తిచే నన్ను విడిచింది. నేను ఇప్పుడు స్వస్థతగా యున్నాను

అధ్యక్షులు రామమూర్తి గారు ఇట్లు వన్యసించిరి: వారితో నాకు ప్రత్యక్ష పరిచయం లేకపోయిననూ వారినిగురించి నేను చాలా విన్నాను. చదివాను. వారు ఆంధ్రదేశానికి మహత్తర త్యాగం చేసియున్నారు.

గాంధీజీ సూచించిన కనీసకార్యక్రమం

అమలులో నిరుద్యోగం దూరం కాగలదని శ్రీ ప్రగడకోటయ్య

చీరాల, అక్టోబరు 10

హరిజనోద్ధరణ మద్యనిషేధం,ఖద్దరు ధరించుట, చేతివృత్తుల, కుటీర పరిశ్రమల ప్రోత్సాహం మొదలుగాగల సూత్రులన్నీ మన బాపూజీ చూపించిన నిర్మాణ కార్యక్రమములోని విభాగాలు. ఈ కనీస కార్యక్రమమును ఆచరణలోకి తేగలిగినవాడు దేశంలో నిరుద్యోగంగాని దారిద్ర్యంగాని మటుమాయం కాగలదు. మనజనసంఖ్యలో సగానికి పైగానున్న పేదప్రజలబతుకు దెరువులో ఎంతో మార్పును తీసుకురాగలదు. ఇందు కొరకే గాంధీజీ మ

K-TE

కిర్లోస్కర్

(1888 లో పాపంబడినది)

యంత్రపు చెరుకు గానుగలు

తక్కువ, తక్కువ ఖర్చుతో అతి త్వరగా అత్యధికంగా చెరుకు-రసమును తీయుటకు కిర్లోస్కర్ చెరుకు గానుగలనే ఎన్నుకొండుడు. రోలర్లు, గేర్లు, బేరింగులు, మొదలైనట్టి ముఖ్యభాగము లన్నియు., సంవత్సరాల కొలదీ నిరాఘాటంగా పనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, పిరంగి లోహములతో తయారు చేయబడినవి. ఎట్లచేత లాగబడునట్లే గానుగలు కూడ నిర్మింపబడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి.,
కిర్లోస్కర్ (సౌత్. సతారా జిల్లా)

ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నగరములో సేల్స్ డిపో ఆఫీసు:

మెసర్స్: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.

4-5, దుర్గాభవన్, 111, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

గొప్ప వేలం అమ్మకము

మూసాబిల్డింగ్, ఆబిడ్ రోడ్ నందు

1958 అక్టోబర్ 12 వ తేదీ ఆదివారము

హైదరాబాద్ ప్రముఖ నవాబులు సంపాదించిన మహత్తర వస్తువులు, క్యూరీలు, పాతకాలపు మార్బుల్ విగ్రహములు కంచు విగ్రహములు, ఇంగ్లీష్ కాకరి, కట్లరి. గాజు సామగ్రి, ఇ. పి. వేర్, వర్షియన్ ఇంగ్లీష్ కార్పెట్లు, పెయింటింగులు, పియానో, సేఫ్‌లు, పెడస్టల్ పంఖాలు మరియు అనేక రకముల విలువగల వస్తువులు, డ్రాయింగ్, డైనింగ్ మరియు బెడ్‌రూములకు తగిన ఉత్తమ ఫర్నీచర్.

నేడే తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,

మూసాబిల్డింగ్, ఆబిడ్ రోడ్, ఫోన్. నెం. 4849.

అందమైన 7 వ వారము

బద్రీనాథ్, కేదార్‌నాథ్, మధురబృందావనం, ద్వారక, హరిద్వార్, పూరీజగన్నాథ్, రామేశ్వరం మున్నగు పుణ్య స్థలములు గేవాకలర్ లోచూచి ఆనందించండి

ఆదర్శలోక్ సమర్పించు

తీర్థయాత్ర

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)

తా॥ మహిపాల్, జైమాల, హీరాలాల్.

[ఇండియా లో 300 పుణ్యస్థలాలు గేవాకలర్ లో చూపబడును.]

దర్శకత్వం: ఆదర్శ్. సంగీతం: సురేష్ తల్వార్.

ప్యాలెస్ హైదరాబాదు. మినర్వా సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, మరియు 9-30 గం॥

(Trupix) పి) కాష్ పిక్చర్స్ విడుదల)

8 వ మహత్తర వారము

బిమల్ రాయ్ పొడక్షన్స్

"మధుమతి"

నటవర్గము :- దిలీప్‌కుమార్, వైజయంతిమాల, ప్రాణ్, జయంత్, తివారి, జానీవాకర్.

దర్శకత్వం: బిమల్ రాయ్. సంగీతం: సలీల్ చౌదరి.

జమ్ ఖుద్ & ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

(Cima) రషీద్ మెహతా అండ్ కంపెని విడుదల.

విమర్శించే పత్రికల్ని రాజకీయ నాయకులు ద్వేషించరాదు

విజయవాడసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం అభిభాషణ

విజయవాడ, అక్టోబరు 10

"రాజకీయ నాయకులు తమను విమర్శించే పత్రికా సంపాదకులను ద్వేషించరాదు. వారినే తమ నిజమైన మిత్రులుగా భావించి, వారి సూచనలను, సలహాలను సహృదయతతో పరిశీలించాలి. నామట్టుకు నేను రాజకీయ రంగంలో చురుకుగా పాల్గొంటున్నప్పుడు నన్ను చాలా పత్రికలు విమర్శించేవి. నేను ఎప్పుడూ వాటి అభివృద్ధికోరుతూనే వుండేవాణ్ణి" అని భారతప్రభుత్వ కంపెనీలా సలహా సంఘం అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇక్కడ దివ్యజ్ఞాన సమాజ భవనంలో జరిగిన స్థానిక పత్రికా సంపాదకుల, రచయితల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. సభకు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు

విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షులు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావు, శ్రీ విశ్వనాథం గారికి స్వాగతం పలుకుతూ ఆయన రాజకీయ నాయకుడు మాత్రమే కాక, సాహిత్య విపాసువు అని చాలామందికి తెలియదని, 64సంవత్సరాల వయస్సులో ఆయన ఇప్పుడు ప్రేమగీతాలు కూడా వ్రాస్తున్నారంటే,అది ఆయన సాహితీ హృదయానికి నిదర్శనమని, ఆయన మర్యాద మన్నలు, సంస్కృతి సభ్యతలు ఆంధ్రులకు చిరపరిచితాలని పేర్కొన్నారు.

శ్రీ విశ్వనాథం తమ ప్రసంగంలో పత్రికా సంపాదకుల వ్రాతలలో తీవ్రత, ఉద్వేగం వుండడం అవసరమేనని, కాని అవి "అతి"గా వుండకూడదని, ప్రజాశ్రేయస్సే పత్రికా సంపాదకుల లక్ష్యమని, కాబట్టి ఆ లక్ష్య సాధనకు వారు నిర్భయంగా, నిష్పాక్షికంగా,మృదువుగా ఎవరినైనా విమర్శించవచ్చునని అన్నారు. (ఒ.వి)

కాశీలో 144 వ సెక్షన్

పికెటింగ్ జరిపిన 6 గురి అరెస్టు

వారణాశి, అక్టోబరు 10

మొన్నటినుండి వారణాశిలో 144 సెక్షన్ విధించబడింది. అయినా విద్యార్థులు లెక్కచేయకుండా యూనివర్సిటీ వద్ద, కాలేజీలవద్ద పికెటింగ్ సాగించారు.

హరిశ్చంద్ర డిగ్రీ కాలేజివద్ద పికెటింగ్ సందర్భంగా యూనివర్సిటీకి చెందిన 5 గురు, ఆ కాలేజీకి చెందిన ఒకరు అరెస్టు చేయబడ్డారు నిన్న కాశీహిందూ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం మూసివేసినందుకు నిరసనగా హరిశ్చంద్రా కాలేజి, కాశీవిద్యాపీఠం విద్యార్థులు సమ్మె జరిపారు.

[యు-పి-ఐ]

వ్యవసాయ పట్టభద్రులకు కనీసవేతనం

250 ఉండాలని మంత్రులకు ప్రతినిధివర్గం విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టో 10

రాష్ట్రంలోని వివిధజిల్లాలకుచెందిన వ్యవసాయోద్యోగుల ప్రతినిధివర్గం ఇటీవల వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిని కలసి ప్రభుత్వం జిల్లాల స్కేల్సును పునః పరిశీలిస్తున్న సందర్భంలో వ్యవసాయపట్టభద్రులకు న్యాయంజరిగేటట్లు చూడాలని అభ్యర్థిస్తూ ఒక మెమోరాండంను సమర్పించినది. వ్యవసాయ పట్టభద్రులకు. 250 కనీసవేతనంఉండాలని యీ ప్రతినిధివర్గం కోరింది.

ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల వేతనాలలో చాల వ్యత్యాసం ఉన్నదని వారు పేర్కొన్నారు. వ్యవసాయం పట్ల అధిక ప్రాధాన్యం చూపబడుతున్నదృష్ట్యా వ్యవసాయశాఖలో పని చేస్తున్నవారికి ఆకర్షకమైన వేతనాలివ్వాలని ప్రతినిధివర్గం కోరింది.

గువ్వలగూడెంలో మహిళామండలి

శ్రీమతి లక్ష్మీకాంతమ్మచే ప్రారంభోత్సవం

ఖమ్మం, అక్టోబరు 9

ఖమ్మం తాలూకా గువ్వలగూడెం గ్రామంలో చాలమంది స్త్రీల సమక్షంలో సోమవారంనాడు మహిళా మండలికి శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ, (ఎం ఎల్ ఏ.) ప్రారంభోత్సవంచేసింది.

ఈ మండలి గ్రామంలోని స్త్రీలకు వినోద కాలక్షేపాన్ని కలిగించడమే గాక ఉపయుక్తమైన చేతివృత్తులలో శిక్షణ యిస్తుందికూడ. మహిళా సంక్షేమ విస్తరణ ప్రాజక్టు సభ్యురాలు శ్రీమతి వన్నం సావిత్రి కృషితో యిది నెలకొల్పబడింది. మహిళా సంక్షేమానికి వినియోగించబడిన యీ సంస్థ ప్రాధాన్యమునుపాలేరు ఎస్.ఇ.ఓ. శ్రీమతి అనసూయ వివరించినది.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తన ప్రసంగంలో గాంధీ జయంతి ఉత్సవాల సందర్భంగా యీ సంస్థ స్థాపించబడటం సమంజసంగా ఉందన్నది. మహాత్మా గాంధీ పిలుపునందుకొని భారత మహిళలు మేల్కొన్నారు. స్త్రీవిద్యా,వారి సాంఘిక, ఆర్థిక స్థాయి అభివృద్ధి పట్ల ఎక్కువ శ్రద్ధచూపాలని ఆమెఅన్నది. ప్రాచీన భారత మహిళ సాంప్రదాయాల్ని పరిరక్షించవలసిందిగా ఆమె స్త్రీలకు విజ్ఞప్తి చేసింది.

భారత స్త్రీలు విలువైన ఓటు హక్కును పొంది బలమైన రాజకీయ స్థాయిని సంపాదించారనిఆమెఅన్నది. ఇట్టి స్థితిని సాధించడానికి యితర దేశాలలోనిస్త్రీలు సమరాన్ని సాగించవలసి ఉందని ఆమె అన్నది. పరిమైన విద్యద్వారానే స్త్రీలు తమ ఓటు హక్కునుసద్వినియోగంచేసుకోగలరు.

స్త్రీలకు యిచ్చిన రక్షణల్ని ప్రస్తావించి భవిష్యత్తులోవారు మంచి అభివృద్ధినిసాధించగలరనడంలో సందేహం లేదని శ్రీమతిలక్ష్మీకాంతమ్మ అన్నది.

సంక్షేమ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొని, దేశాన్ని సౌభాగ్యవంతము చేయడానికి తమ పాత్రను నిర్వహించాలని ఆమె స్త్రీలకు విజ్ఞప్తి చేసింది.

(ఎ. ఎస్. ఎస్)

నెల్లూరు నగరానికి వరదముంపు ప్రమాదం

పెన్నానదిపరవళ్లుత్రొక్కుతున్న పరిస్థితి

నెల్లూరు, అక్టోబర్ 10

పెన్నా నది వరదనీటి మట్టం చాల వేగంగా పెరుగుతున్నదనీ ప్రస్తుతమట్టం అధికవర్షాలవల్ల ఇంకా పెరిగేట్లయితే నెల్లూరు నగరంలో కొంత భాగము ముంపుపాలు కాగలదనీ తెలుస్తున్నది.

ప్రస్తుతం పెన్న నీటిమట్టం ఆనకట్ట మీద 10.7 అడుగులఎత్తున ఉంది.

భద్రతాచర్యగా పల్లపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు చేరుస్తున్నారు.

ఇక్కడికి 10 మైళ్ల దూరాన గల పత్తిపాలెంవద్ద నదీ మధ్యభాగములోని ఒక ఇసుక మేటిపై చిక్కుకుపోయిన ఒకగొర్రెలకాపరిని రక్షించేప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

(యు. పి. ఐ.)

కార్మిక స్థాయీసంఘం

బొంబాయిలో సమావేశం

కొత్తఢిల్లీ, అక్టోబర్ 10

కార్మిక స్థాయీ సంఘం బొంబాయిలో యీనెల 28, 29 వ తేదీలలో సమావేశం అవుతుంది.

పారిశ్రామిక వివాదాల చట్టము సవరణ, మోటారు రవాణా కార్మికుల ఉద్యోగ పరిస్థితులను క్రమబద్ధము చేయడానికి రూపొందించవలసిన శాసనం మొదలైన విషయాలు ఈ సమావేశంలో చర్చకు వస్తాయి. పారిశ్రామిక కార్మికుల ఉద్యోగ విరమణ వయస్సు, క్రమశిక్షణనిబంధనలదృష్ట్యా పెద్ద ఎత్తున సమ్మెలను నిర్వహించడంలోని ఉచితానుచితాలను పరిశీలించాలనే ప్రతిపాదన, కార్మిక శాసనాలు తీర్పులు మొదలైన వాటి సమీక్ష, యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యపథకం, ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం నిర్వహణ గురించి కూడా చర్చ జరుగుతుంది.

నిజామాబాదులో బీడీ కార్మికుల సత్యాగ్రహం

నిజామాబాద్, అక్టో 10

ముగ్గురు పురుషులు, ఇద్దరు స్త్రీలు గల బీడీ కార్మికుల సత్యాగ్రహుల జట్టు నిన్న ఇక్కడ అరెస్టు చేయబడినది. ఆర్మూర్ లో గూడ నిజామాబాదు బీడీ కార్మికుల సత్యాగ్రహానికి సానుభూతి సూచకంగా కార్మికుల సంఘటిత పరచడానికై చేయబడిన ప్రయత్నం పోలీసులచే నిరోధింపబడినది.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, అక్టోబర్ 12

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమ వివరణ (తెలుగు, ఉర్దూ), 6-40 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 7-00 హైదరాబాద్ బి వరె, 7-15 హసన్ మహమ్మద్: కానూన్ వాద్యము 7-30 మహమూద్ బేగ్: తుమ్రీ, దాదరీ 7-45 కర్ణాటక సంగీత శిక్షణ (జూనియర్లకు) 8-00 హైదరాబాద్ బి వరె 8-15 హిం-వా, 8-30 హైద్రాబాద్ బి వరె) 8-45 పిల్లలకు కొత్త పాటలు (ఉర్దూ) 9-00 పిల్లల కార్యక్రమం (ఉర్దూ) 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ), 1-00 హైద్రాబాద్ బి వరె 1-30 సుగమ్ సంగీత్ 1-50 హైదరాబాదు బి వరె 2-00 శాస్త్రీయ సంగీత్ (భ) 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వరె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైద్రాబాద్ బి వరె, 6-15 నగరవాణి 7-00 హైదరాబాద్ బి వరె, 7-15 కన్నడ కీర్తనలు 7-30 హైదరాబాద్ బి వరె 8-00 హైదరాబాద్ బి వరె 8-30 ఆంగ్లంలో ప్రసంగము 8-50 రేడియో వార్తావాహిని 9-00 హైదరాబాద్ బి వరె 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ బి వరె 9-45 ఘజల్ (ఎ.భ), 10-00 సుగమ సంగీతగోష్ఠి (భ), 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాదు- ఎ వరె, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ ఎ వరె 7-45 హైద్రాబాదు ఎ వరె, 8-00 ఆం-వా, 8-15 హైద్రాబాద్ ఎ వరె 8-30 మందాకిని (సంస్కృత కార్యక్రమము) 8-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి) 9-00 పేరి సుబ్బారావు: వయొలిన్ 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె 1-00 ఆకాశవాణి వాద్యబృందం (విజయవాడనుండిరిలే) 1-30 హైదరాబాద్ ఎ వరె 1-50 తె-వా, 2-00 బాలవినోదం 3-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వరె 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 చిత్రసీమ 8-00 పేరి సుబ్బారావు: వయొలిన్ 8-30 హైదరాబాద్ ఎ వరె 8-50 హైదరాబాద్ ఎ వరె 9-00 ఆం-వా, 9-15పదాలు, జావళీలు 9-30 రసమయి: సారస్వత కార్యక్రమం (మద్రాస్ నుండి రిలే) 9-45 హైదరాబాద్ ఎ వరె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 పద్మావతీ గోఖలే (ఎ.భ), 7-45సంగీతశిక్షణ (హైద్రాబాద్ నుండి రిలే) 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 మందాకిని (హైదరాబాదు నుండి రిలే) 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఎ.ఐ.ఆర్ వాద్యబృందము (మద్రాస్ నుండిరిలే) 1-30 సీత, అనసూయ(భ), 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00బాలవినోదం (హైదరాబాద్ నుండి రిలే) 3-00 మద్రాస్ వరె 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయకుశలోపరి 7-40 లలితసంగీతం: ఇవటూరి ఇందిర 8-00 శిష్టు గౌరీపతి శాస్త్రి: వీణ 8-30 ఆంగ్లంలో ప్రసంగము 8-45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (భ), 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: ఇవటూరి ఇందిర 9-30 రసమయి- సారస్వత కార్యక్రమం (మద్రాస్ నుండి రిలే) 9-45 జావళీలు 10-00 శిష్టు గౌరీపతి శాస్త్రి: వీణ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ బెంగాలీసమితి

హైద్రాబాద్, అక్టోబర్ 10

హైద్రాబాద్ బెంగాలీ సమితి హిమాయత్‌నగర్ లోని సమితికార్యాలయ ఆవరణలో అక్టోబర్ 18 నుండి 23 వరకు దుర్గాపూజ మరియు దసరా ఉత్సవాల్ని నిర్వహిస్తుంది.

వాణిజ్య వార్తలు

గుళ్ళా బుచ్చయ్యగారి సంకలేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం 4941

హైద్రాబాదు, అక్టోబరు 10

120 - పౌండ్లు పల్లాఒక్కంటికి

పొడ్డియ్యం	56-8-0	59-8-0
వెంబర్లు	58-8-0	62-0-0
పాంబర్లు	65-8-0	70-0-0
మూకలు	38-0-0	48-0-0
వరంగల్ పాం॥	68-0-0	72-0-0
కందులుపెద్దవి	68-0-0	68-10-0
కందులు చిన్నవి	58-0-0	60-0-0
మినుములు	49-8-0	50-0-0
పెసగలు	56-0-0	57-12-0
శెట్లం	45-0-0	52-0-0
పెసట్లు కొ॥	55-0-0	59-5-0
తెల్లజొన్నలు	42-0-0	43-8-0
పచ్చజొన్నలు	37-0-0	38-8-0
మిరపకాయలు	160-0-0	200-0-0
నువ్వు	58-0-0	65-0-0
పుల్లిగడ్డ కొ॥	13-8-0	24-0-0
వింతపండు కొ॥	62-0-0	75 0-0
పల్లపువులవలు		65-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
పద్దలు	39-0-0	40-0-0
బోధన్ శక్కర (సం॥18)		105-8-0
పెద్దకందిపప్పు	80-0-0	85-0-0
చిన్నకందిపప్పు	75-0-0	78-8-0
పెసరపప్పు	70-0-0	71-8-0
పెసరపప్పు	55-0-0	85-0-0
మినుపపప్పు	65-0-0	70-0-0
లంకపిండి		71-0-0
అముదాలు	61-0-0	62-8-0
యేర్రనువ్వులు		99-5-0
యిలాతి కాయచిన్నది		48-0-0

12 తెర్ల మణుగు

అల్లం	7-0-0	8-0-0
యెల్లిగడ్డ	11-0-0	13-8-0

ఏలూరు ప్రాంతపు బియ్యపు అవసరాలు

జిల్లా అధికారులచే సర్దుబాటు

ఏలూరు, అక్టోబరు 10

ఈ ప్రాంతంలో బియ్యపు మిల్లులు మూసివేయబడక పూర్వంగల ధరలకు ప్రజలకు బియాన్ని అమ్ముటకై చిల్లర ధాన్య వ్యాపారులకు తగుమొత్తంలో బియ్యాన్ని అందచేసే ఏర్పాట్లు జిల్లా అధికారులు చేశారు.

పల్కుమూనె	18-8-0
ఆలుగడ్డలు	5-0-0

ఈప్రకారము యీరోజు యినుపధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించ వచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

పిడ్డంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైద్రాబాదు, అక్టోబరు 10

బంగారం		108-8-0
ఆర్నోక్ చీపులు		108-12-0
నవరత్న		72-4-0
వెండి	100 కి	186-8-0
చిల్లర	తు. 1కి.	1-14-0

గజ్వేల్ ఉపఎన్నిక

స్వతంత్ర అభ్యర్థిని బలపరచ కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 10

గజ్వేల్ నియోజకవర్గం నుండి అసెంబ్లీకి జరుగనున్న ఉప ఎన్నికలో పోటీనుండి కమ్యూనిస్టుపార్టీ తన అభ్యర్థిని ఉపసంహరించుకొన్నది. కమ్యూనిస్టుపార్టీ ఈ ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థి భూమాశీని బలపరచగలదు నిన్న ఉపసంహరణలకు తుదిరోజు ఆరుట్ల రామచంద్రారెడ్డి (కమ్యూనిస్టు) రాజారెడ్డి (స్వతంత్ర) రంగంనుండి తప్పుకొన్న తర్వాత ఇప్పుడు ముగ్గురు మిగిలి ఉన్నారు. వారు ఆర్. నరసింహారెడ్డి [కాం] భూమాశీ (స్వతంత్ర) మరియు వీరయ్య చౌధరి. పోలింగ్ నవంబరు 2 జరుగుతుంది.

రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు (శ్రీ) కళా వెంకట్రావుగారు అక్టోబర్ 15వ తేదీ సాయంత్రం 3 గంటలకు నిజాంసాగర్ ఆనకట్ట ప్రాంతానికి వెళ్ళుతారు. మదనూరుకూడా సందర్శించి తిరిగివారు 17వ తేదీ నగరం చేరుతారు-

పసందైన 10 వ వారము

పుష్పపిక్చర్స్ వారి,

* ఘర్ సంసార్ *

తా: నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్.

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-15, 6-15 మరియు 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్.

అద్భుతమైన 4 వ సంయుక్త వారము

ఫిల్మ్ స్థాన్ వారి

హం భి- కుచ్- కమ్- నహీ

(గేవాకలర్ నృత్యములు)

తా॥ అమిత, రంజన్, సుమిత్ర, మంజు, రాజ్‌కిషోర్.

దర్శకత్వం : రామన్ లాల్ దేశాయ్. సంగీతం : ఎస్. డి. బతీష్.

దిల్ షాద్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు; 3-30, 6-30 మరియు 9-30 గం॥

అశోక్- నిజామాబాద్.

నేటి నుండి: ప్రకాష్- గుల్బర్గా. దీపక్- లాతూర్.

తదుపరి మార్పు: స్టేట్- ఔరంగాబాద్.

(CIMA) ఫిల్మ్ స్థాన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ఆంధ్రప్రదేశ్ అంతటా అత్యద్భుతముగా ప్రేక్షకులచే పొగడబడుచున్న అసమాన వినోద చిత్రము ఇంపైన పాటలు, మనోహరమైన సన్నివేశములు, ఆకర్షణీయ నృత్యములతో ఆనందపరచు మహత్తర గాథ.

కుటుంబములకు అత్యుత్తమ వినోదము నిచ్చు ఉత్తమ కథావస్తువు.

అనుపమ చిత్రం

అత్త ఒకింటి కోడలే

(తెలుగు)

తా॥ జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్ళు, గిరిజ, పద్మలత, ప్రమీల, సూర్యకాంతం, చదలవాడ కుటుంబరావు మరియు సీత.

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల

-: ఒకేపర్యాయము :-

సాగర్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాదు. రాజరాజేశ్వరి పరంగర్.

నేడు 3 ఆటలు :- 2-15, 6-00, 9-30 గం॥

[Cima] పూర్ణా రిలీజ్.

జాతీయ పునర్నిర్మాణ కృషిలో గ్రామీణ విద్యా సంస్థల పాత్ర

జాతీయ సంస్థ సమావేశంలో డాక్టర్ శ్రీ మాలి ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషను సిఫార్సుపై గ్రామసేవ డిప్లొమా తరగతులను బి. ఏ పట్టానికి సమానంగా అయిదేళ్ళపాటు భారత ప్రభుత్వం గుర్తించిందని కేంద్ర విద్యా మంత్రి, డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి యిక్కడ జాతీయ గ్రామీణ ఉన్నత విద్యా సంస్థ పంచమ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ వెల్లడించారు.

గ్రామీణ పునరుద్ధరణ కృషిలో గ్రామీణ విద్యా సంస్థలు వహించవలసిన పాత్రను గురించి ప్రస్తావిస్తూ, ఆ సంస్థలు గ్రామీణ పునర్నిర్మాణ కేంద్రాలుగా పనిచేయాలనీ, విద్యావంతులైన యువకులు ఒక నూతన సాంఘిక, ఆర్థిక దృష్టిని అలవరచుకొనవలసి వుందనీ అన్నారు.

హైస్కూలు, లేదా హయ్యర్ సెకండరీ స్కూలు విద్యను పూర్తిచేసుకున్న తరువాత ఒక సంవత్సరంపాటు నిర్బంధంగా విద్యార్థులు సాంఘిక సేవ చేయాలని ప్రధాన మంత్రి చేసిన ప్రతిపాదనను గురించి కూడా డాక్టర్ శ్రీ మాలి ప్రస్తావించారు- ఆ సంవత్సరంలో, వారు ఒకవైపు తీవ్రంగా వ్యాయామ శిక్షణ పొందుతూనే, మరో వైపు ప్రయోజనాత్మకమైన సాంఘిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తలపెట్టారని ఆయన అన్నారు.

యువకులలో సాంఘిక భావాలనూ, ఉన్నత క్రమశిక్షణ భావాన్నీ పెంపొందిస్తూ, జాతీయ పునర్నిర్మాణ కృషిలో పాల్గొనేందుకు తగినట్లుగా వారిని తర్ఫీదు చేయడమే యీ పథకం ముఖ్యోద్దేశమనీ, యీ కృషిలో గ్రామీణ విద్యా సంస్థలు ఉత్తమ పాత్ర వహించగలవనీ కూడా ఆయన అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: "గ్రామీణ విద్యా సంస్థలు యిప్పటికి రెండేళ్ళనుంచీ పనిచేస్తున్నాయి. కొంతమంది విద్యార్థులు అప్పుడే వ్యవసాయ శాస్త్రంలో డిప్లొమా తరగతులను పూర్తిచేసుకొని, ఉద్యోగాలు చేస్తున్నారు. గ్రామ సేవలో డిప్లొమాకు తర్ఫీదు పొందుతున్న మొదటి బట్టు విద్యార్థులు వచ్చే యేడాది పరీక్షకు హాజరు అవుతున్నారు. వారి శిక్షణ పూర్తి అవుతోందంటే, వారికి తగిన ఉద్యోగం లభిస్తుందా లేదా అని నేనుఆందోళన పడుతున్నాను.

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషను సిఫార్సుపై గ్రామ సేవలో డిప్లొమా తరగతులను బి. ఏ పట్టానికి సమానంగా అయిదేళ్ళపాటు భారత ప్రభుత్వం గుర్తించిందని చెప్పడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. ఇందువల్ల యీ సంస్థలకు ఒక పెద్ద అడ్డంకు తీరిందనే చెప్పవచ్చును. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యీ విధంగానే యీ డిప్లొమాను గుర్తిస్తాయని నా ఆశ.

ఉన్నత ప్రమాణాలు

ఈ విషయాన్ని అంతర్విశ్వవిద్యాలయ సంస్థకుకూడానివేదించాము. ఈ సంస్థలో ఉన్నత విద్యా ప్రమాణాలను పాటిస్తే, అవి బహుమాకరించే డిప్లొమాలను కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలూ, విశ్వవిద్యాలయాలూ కూడా పరిగణించగలవనడంలో నాకెట్టి సందేహమూ లేదు.

గ్రామీణ విద్యా సంస్థల విజయం తమ డిప్లొమాలకు పరిగణనలు పొందడంతోటే పూర్తికాదు. నూతనోత్సాహంతో గ్రామ సేవకు పూనుకునే పట్టభద్రులను తర్ఫీదు చేయడమే ఆ సంస్థలు సాధించే విజయాలకు గీటురాయి. ఈ సంస్థలలో చదువుతున్న వారు కూడా ఇప్పటికే అత్యధికంగా వున్న నిరుద్యోగుల జాబితాలో చేరితే యీ సంస్థల కృషి విఫలమయినట్లే. అవి నిజానికి గ్రామ పునర్నిర్మాణ కేంద్రాలుగా పనిచేస్తూ విద్యావంతులైన యువజనులలో ఒక విధమైన నవ సాంఘిక, ఆర్థిక చైతన్యాన్ని కలిగించాలి ఆ సంస్థలే వారికి తగిన ఉద్యోగాలు దొరికేటట్లు చూడాలి.

విద్యాసంస్థలు ఉద్యోగాలు కల్పించలేవన్నమాట వాస్తవమే, అయితే, నిరుద్యోగులకూ, తగిన ఉద్యోగం లేనివారికీ సరియైనపని చూపడం శ్రేయోరాజ్యం కాగలదు. నిరుద్యోగుల సంఖ్య పెరిగి పోతున్న యీ విషాద పరిస్థితిని మనం ధైర్యంగా యెదుర్కోవాలి విద్యాసంస్థలు ఉద్యోగాలను కల్పించలేకపోయినా, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి పట్ల అవి నిర్లక్ష్య భావాన్ని ప్రదర్శించరాదు.

విద్యావంతులైన యువకులలో యిప్పటికే అసంతృప్తి ప్రబలింది. ఈ అసంతృప్తి మరీ పెరగకుండా చూడాలంటే, ఉన్నతవిద్యను సంపుపు అవసరాల దృష్ట్యా ప్రణాళికాబద్ధంగా రూపొందించాలి. అందువల్ల విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న యువకులు యీ సంస్థలో తగిన సలహాలనిచ్చే విషయాన్ని గురించి శ్రద్ధవహించాలి. ఈ బాధ్యతను మనం స్వీకరించనప్పుడు భారతప్రభుత్వం అసలు యీ ప్రయోగాన్ని యెందుకు తలపెట్టాలి? ఇప్పుడున్న మామూలు కళాశాలలతోనే మనం సంతృప్తి పడవచ్చు. వాటిలో కొన్ని ఎంతో సమర్థంగానూ, అత్యుత్తమంగానూ కృషి చేస్తున్నాయి కూడా.

గ్రామసీమల సమస్యలను తీర్చడానికేగాని, వాటిని పెంచడానికి కాదు గ్రామీణ విద్యాసంస్థలను ఏర్పాటు చేసింది. నిజానికి పల్లెపట్టులలో చేయవలసిన పనియెంతో వుంది. పాఠశాలలు నిర్మించడంలోనూ, రోడ్లు వేయడంలోనూ, ఆసుపత్రులు నిర్మించడంలోనూ గ్రామీణ విద్యాసంస్థలు యువజనులకు తగిన ప్రావీణ్యాన్నిగరపాలి. అప్పుడే ప్రతివారికీ మంచి జీతాలపై పని దొరుకుతుంది

ఈ సంస్థలలో తర్ఫీదు పొందిన యువకులు వివిధ రకాల గ్రామసేవా కార్యక్రమాలకు నాయకత్వం వహించాలి. గ్రామ పాఠశాలను స్థాపించడమనండి, సహకార సంఘాన్ని, ఆసుపత్రినీ, కుటీర పరిశ్రమను నెలకొల్పడమనండి, వ్యవసాయ విస్తరణ భూమిని సాగులాయకీచేసే కార్యక్రమ మనండి—ఏదో ఒక రంగంలో వారికి తగిన ఉద్యోగాలు దొరక్కపోవు.

అదర్శవాదులయిన యువ విద్యావంతులు యింకా యెన్నో పనులు చేయవచ్చును వాటివల్ల తమకు ప్రతిఫలం లభించడమే గాక, గ్రామ ప్రజానీకానికి భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అనేక ప్రయోజనాలు కల్గుతాయి గ్రామీణులకు నిజమయిన సేవ చేయాలంటే గ్రామీణ విద్యాసంస్థలు యిందుకు పూనుకోవాలి. సంఘము నుంచి తాము పొందినదానికి ప్రతిఫలముగా, వారు సంఘానికీ, దేశానికి సేవ చేయడం ఏమంత ఇబ్బందికాదు.

గ్రామీణ విద్యాసంస్థలకు విద్యార్థులను ఎంచుకునే సమస్యకూడా ప్రధానమైనదే కొన్ని ఆదర్శాలూ వాయకత్వ లక్షణాలూకలవారిని మాత్రమే ఎంచుకోవాలి క్లిష్టపరిస్థితులలోకూడా వారు సంఘ సేవ చేయడానికి సిద్ధంగా వుండాలి వారిలోకొంతమందియినా పెద్ద చదువులకు పోవాలనీ లేదా పెద్ద ఉద్యోగాలు వచ్చే పరీక్షలలో పోటీ చేయాలని కుతూహల పడుతూ వుండవచ్చు అందుకు వారిని ఆపరాదు వారికి ఆ అవకాశం యిస్తూనే వుండాలి. అయితే, యీ సంస్థలను ప్రారంభించడంలో ప్రధానలక్ష్య మేమిటంటే స్థానిక ప్రజల పరిస్థితులను చక్కబరచడానికి కంకణంకట్టుకున్న నవయువక బృందాలను తయారు చేయడమే. గ్రామీణ విద్యాసంస్థల అధ్యాపకులూ, విద్యార్థులూ యీ జ్ఞాన్ని విస్మరించరాదు.

నిర్బంధ సాంఘిక సేవ

హైస్కూలు లేదా హయ్యర్ సెకండరీ స్కూలు విద్య పూర్తి చేసుకున్న వారు అంటే దాదాపు 17ళ్ళ యువకులంతా ఒకవేడాడిపాటు నిర్బంధంగా సాంఘిక సేవ చేయాలన్న ప్రతిపాదనను ప్రవేశ పెట్టాలని ప్రధానమంత్రి కొంతకాలంగా యోచిస్తున్నారు ఒకవైపు వారు తీవ్రమైన వ్యాయామ శిక్షణ పొందుతూనే మరో వైపు ప్రయోజనాత్మకమైన సంఘ సేవను ఆచరించాలని తలపెట్టడమైనది వారిలో సంఘ సేవా భావనూ, ఉన్నతశ్రమశిక్షణాభావాన్ని పెంపొందిస్తూ జాతీయనిర్మాణ కార్యక్రమాలు నిర్వహించేందుకు తగినవారుగా వారిని తర్ఫీదు చేయడమే యీపథకం ఉద్దేశం. ఇందువల్ల యువకులకు ఆయుధ ప్రయోగ శిక్షణ మినహాగా, మిగిలిన సైనిక శిక్షణ అంతా లభ్యమైనట్లే. ప్రణాళికలో పేర్కొన్న సాంఘిక విధానాలను అమలు జరిపేందుకునూ, పెద్దఎత్తున కృషిసాగవలసి వుంది ప్రధానమంత్రి చేసిన యీ సూచనను నా మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నది పనికివచ్చే ఒక పథకాన్ని మేము యిప్పుడు రూపొందిస్తున్నాము. ఈ విషయంలో గ్రామీణ విద్యా సంస్థలు చొరవ తీసుకుని, సమూనా పథకంగా తమ విద్యార్థులకు నిర్బంధ సాంఘిక సేవా పథకాన్ని ప్రవేశపెట్టాలి.

దేశంలోని యువజనుల కందరకూ నిర్బంధ సాంఘిక సేవా పథకాన్ని ప్రారంభించడంలో గ్రామీణ విద్యా సంస్థల అనుభవం ప్రభుత్వానికి ఉపయోగపడగలదు. జాతీయ పునర్నిర్మాణ కృషికి లభ్యం కాగల సృజనాత్మక శక్తినంతనూ యింతవరకూ వుపయోగించడం జరగలేదు- ఇందుకై యిప్పుడు తీసుకుంటున్న యీ తొలి చర్యకు మీ అందరి సహాయ సహకారాలు లభిస్తాయని నా ఆశ."

అక్టోబర్ 13 సోమవారము నుండి 16 గురువారమువరకు
ప్రతిరోజు సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటిని.
"దొంగరాముడు"
(తెలుగు)
తా॥ వాగేశ్వరరావు, సావిత్రి.
దీపక్ మహాల్ టాకీస్
(ఫోన్ నెం. 2697)
(తగ్గింపు రేట్లు)

ఇంపైన 4 వ సంయుక్త వారము.
పద్మినీ పిక్చర్స్ (మద్రాస్)
సుహాగ్
తా॥ టి. ఆర్. రాజకుమారి, జమున, శివాజీ గణేశన్.
లిబర్టి హైదరాబాద్. యాకుత్ మహల్ హైద్రాబాదు.
నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥
(Cima) చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

16 వ సంయుక్త వారము.
శ్రీ ప్రొడక్షన్స్
మంచి మనసుకు మంచి రోజులు
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ. రాజసులోచన.
రీగల్ & రాజేశ్వర్
హైదరాబాదు. సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥
11 వ రోజు: మార్కండేయ- వరంగల్, 2 వ వారము: రామాటాకీస్-కొత్తగూడెం. హనుమాన్-రాయ్‌చూర్
(CIMA) రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్.

మహత్తర మానవతావాది మహాత్మా గాంధీ

కొన్ని దశాబ్దాలపాటుభారతదేశంలో విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించిన భారత మహాపురుషుడు మహాత్మాగాంధీజన్మించి యిప్పటికి 89 సంవత్సరాలయింది. భారత ప్రజల జీవితంలోని చారిత్రక సంఘటనలతో ఆయనకు అవినా భావ సంబంధంవుంది.

ప్రజానాయకుడు, తత్వవేత్త అయిన మహాత్మాగాంధి ప్రపంచ ప్రఖ్యాత పురుషుడు. రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యాలకొరకు భారత ప్రజలు జరిపిన వీరోచిత పోరాటంపట్ల గొప్ప ఆసక్తినీ, హృదయపూర్వకమైనసానుభూతినీ కలిగివుంటూ వచ్చిన సోవియట్ ప్రజలకు, ఆయన చిరపరిచితుడు. సోవియట్ దేశంలో మహాత్మాగాంధి గొప్ప మానవతావాదిగానూ, తనయావజ్జీవితాన్నీ మహత్తర ఆదర్శాలకే అంకితం చేసిన వ్యక్తిగాను వలసపెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా జరిగినపోరాటంలో భారత ప్రజలను నమికరించడానికి అత్యంతంగా కృషిసల్పిన వ్యక్తిగానూ గౌరవిస్తాము. మహాత్ముని దీర్ఘజీవితంలోని వివిధ దశలను గురించీ మాకు తెలుసు. గత శతాబ్దపు టంత్యంలోనూ, యీ శతాబ్దారంభంలోనూ, దక్షిణాఫ్రికాలో జాతి నిర్వేషకులకువ్యతిరేకంగాఆయనజరిపిన అఖండ వీరోచిత పోరాటాన్ని గురించి మాకు తెలుసు. భారతదేశానికి ఆ మహామహుడు తిరిగి రావడంతోటే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమంప్రారంభించిన విషయంకూడా మాకుతెలుసు. భారతీయ మహాప్రజల నుద్దేశించి గాంధీజీచేసిన విజ్ఞప్తికి లక్షలాది భారతీయ దేశభక్తుల హృదయాలు స్పందించాయి. 1920 లో జాతీయ కాంగ్రెసూ, మహాత్మాగాంధీ యిచ్చినపిలుపునందుకొని, భారతప్రజలు బ్రహ్మాండమైన నహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు బ్రిటిష్ వారిని వైదొలగుమంటూ 1942 లో మహాత్మాగాంధీ చేసిన 'క్విట్ యిండియా' నినాదాన్ని ప్రజలు, వలస పెత్తందారీ పీడనకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి ఒక నినాదంగా మార్చివేశారు. మహాత్మా గాంధీ యొక్క ప్రధాన అనుచరుడైన జవహర్‌లాల్ నెహ్రూ తన స్వీయచరిత్రలో సరిగ్గానే యిలా వ్రాశారు; ప్రజానాయకుడుగా గాంధీజీయొక్క మహత్తర కౌశల్యం ఏమిటంటే ప్రజల మనస్తత్వాన్ని చక్కగా తెలుసుకొని ఉద్యమాన్ని పెంపొందజేయడానికి పరిస్థితులు ఎప్పుడు పరిపక్వంగా వున్నాయో గ్రహించేవారు (రష్యన్‌నుండి పునరనువాదితం).

జాతివిరక్షతలంటే ఏమాత్రంగిట్టని సోవియట్ స్త్రీ పురుషులు, జాతిమత విభేదాలతో ప్రమేయంలేకుండా సమస్త ప్రజలూ స్వతంత్రులు కావాలంటూ గాంధీజీ చేసిన కృషికి గొప్పవిలువనిస్తున్నారు. భారతీయ సమాజంయొక్క అభివృద్ధిని శతాబ్దాలుగా కుంటుపరుస్తూ వచ్చిన, వర్ణవ్యవస్థకు వ్యతిరేకంగా, మహాత్మాగాంధీ ఏవిధంగా తీవ్రంగా పోరాడారో మాకు తెలుసు. వలసపెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా జరిపే సమష్టిపోరాటంలో హిందువులు, ముస్లిములూ ఐక్యతతో నిలబడాలని కోరుతూవచ్చారు.

స్త్రీలకు సమానహక్కులుయివ్వాలని గాంధీజీ జరిపిన పోరాటాన్నీ, భారతీయ ప్రజల మహోన్నత సంస్కృతి సాంప్రదాయాలను పునరుద్ధరించడానికి ఆయన చేసిన కృషినీ, ఆయన దేశభక్తినీ, భారతప్రజలప్రతిభా విశేషాలపట్ల ఆయనకుగల విశ్వాసాన్నీ మేము హర్షిస్తున్నాము.

రష్యాలో మహాత్మాగాంధీకి వుండిన దృఢమైన సంబంధాల గురించి తలచుకుని సోవియట్ స్త్రీ పురుషులు ఎంతో సంతోషపడతారు. రష్యన్‌మహా రచయిత లియో టాల్‌స్టాయ్‌భావాలు గాంధీమహాత్ముని పై గొప్ప ప్రభావాన్ని కలుగజేశాయి. టాల్‌స్టాయ్ చనిపోయిన పది సంవత్సరాల తరవాత, ఆయన జీవితచరిత్రను వ్రాసిన జోసఫ్‌డాక్ "టాల్‌స్టాయ్ పట్ల మీ అభిప్రాయమేమిటి?" అని అడిగిన ప్రశ్నకు గాంధీజీసమాధానంచెబుతూ యిలా అన్నారు: "ఆయనను మనః పూర్వకంగా మెచ్చుకునేవారిలో నేనొకడిని. నాజీవితంలో ఆయనకెంతో ఋణపడివున్నాను."

టాల్‌స్టాయ్‌కి తానెన్నడూ చూడని తన భారతీయమిత్రుడు గాంధీపట్ల గొప్ప గౌరవం ఉంటుందేది. మహాత్ముని స్వీయచరిత్రను టాల్‌స్టాయ్ ఎంతో ఆసక్తితో పఠించి, ఆయనతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేరు. టాల్‌స్టాయ్ తాత్విక దృక్పథానికీ, గాంధీజీ తాత్విం దృక్పథానికీ సన్నిహిత సంబంధమున్నదని గాంధీజీ జీవితచరిత్ర వ్రాసినవారందరూ అభిప్రాయ పడుతున్నారు. గాంధీజీప్రబోధించిన సత్యాగ్రహానికి టాల్‌స్టాయ్ ప్రబోధించిన 'అహింసాత్మక ప్రతిఘటన' కూడగ్గర సంబంధమున్నది. గాంధీజీ, టాల్‌స్టాయ్‌ల జీవితాలూ భావాలను గురించి పరిశోధనలు జరిపిన ప్రెంచి మహారచయిత, మానవతావాది అయిన రోమారోలాంటివారిద్దరికీ దృక్పథాలు ఒకలాంటివేనని చాలా సార్లు వ్రాశారు ప్రపంచ పీడిత ప్రజల పట్ల వారిద్దరూ చూపిన గొప్ప ఆసక్తి నత్యం విషయంలో వారుచేసిన పరిశోధనలు, తమప్రజల సాంఘిక నైతిక పునరుద్ధరణకై వారు జరిపిన కృషి యీ ప్రెంచి మహారచయితను అత్యంతంగా ఆకర్షించాయి.

మహాత్మాగాంధి తాత్విక దృక్పథంతో తాము వికీభవించడం లేదన్న విషయాన్ని సోవియట్‌ప్రజలు కాదనడం లేదు. కానివిభిన్నమైనప్రపంచ దృక్పథాలను కలిగివుంటూ తమ దేశాలను విభిన్నమైన మార్గాలలోఅభివృద్ధి చేసుకొనడం ఆయాదేశాలకు సంబంధించిన అంతరంగిక విషయమని సోవియట్ ప్రజలు నత్యదా భావిస్తూ వచ్చారు, యిప్పుడూ అలాగే భావిస్తున్నారు చాలవరకుగాంధీమహాత్ముడు రూపొందించిన సూత్రాల ననుసరించి జరిగిన సుదీర్ఘ భారత విముక్తి ఉద్యమంలోని వీరోచిత సంఘటనలపట్ల సోవియట్ ప్రజలకు గొప్ప గౌరవ భావమున్నది.

ఘనోన్నత మానవతాభావాలతో నిండివున్న తన ఉపదేశాలద్వారా మహాత్మాగాంధీ ఒక్క భారతీయ ప్రజలకేగాక అభ్యుదయ ప్రపంచానికంతటికీ అభిమానపాత్రుడయారు.

సూర్యాపేట హైస్కూలు

సూర్యాపేట, అక్టోబర్ 10

సూర్యాపేట హైస్కూలులో జరిగిన వివిధ పోటీలలో యీ క్రింది అభ్యర్థులు తగు మెజారిటీతో గెలుపొందిరి:

జాషువ, జనరల్ క్యాప్టెన్ గేమ్స్, షఫీయొద్దీన్ అసిస్టెంటు క్యాప్టెన్ గేమ్స్. వి. నరసయ్య డిబేటింగ్ సెక్రెటరీ, వెంకటేశ్వర్లు అసిస్టెంట్ సెక్రెటరీ, నజీర్ డ్రామా సెక్రెటరీ, నాగయ్య అ. సె, సుందరం సోషల్ సర్వీస్ సెక్రెటరీ, అప్పారెడ్డి అ. సెక్రెటరీ, రంగారెడ్డి ఎక్స్‌కర్షన్ సెక్రెటరీ, మోహన్ రెడ్డి అ. సెక్రెటరీ.

ఎన్నికలు హెడ్మాస్టరుగారి సమక్షములో ప్రశాంతముగ జరిగినవి.

.....

ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవము

కైఖానుగూడెం, అక్టోబర్ 10

కైఖానుగూడెం ప్రాథమిక పాఠశాల భవనమునకు (భువనగిరి స్టేజి 1 ప్లాకు) డిప్యూటీ కలెక్టరుగారు ప్రారంభోత్సవముచేసిరి జండావందనానంతరం డిప్యూటీకలెక్టరుగారి అధ్యక్షతన సమావేశము ప్రారంభమయ్యెను. శ్రీ ఎస్. నర్సయ్య ప్రధానోపాధ్యాయుడు సి పి ఎస్. బీబీ నగరం మరియుస్థానిక పౌరులు సమావేశములో మాట్లాడిరి డిప్యూటీకలెక్టరుగారు వారిఅమూల్య సందేశమును అక్కడున్న సుమారు 800 ప్రజలకు మరియు 50 మంది బాల బాలికలకు విద్యవలన లాభాలు పిల్లల విద్యకొరకై తల్లిదండ్రులు తీసుకొను శ్రద్ధనుగురించిచెప్పిరి. స్థానిక అదర్శ రైతు శ్రీ భుజంగరావుగారి కృతజ్ఞతాభివందనములతో సమావేశము ముగిసెను. తదుపరి తేనీటివిందు జరిగెను. డిప్యూటీకలెక్టరుగారు యువకులు తోడుచున్న మంచినీటి బావిని దర్శించిరి.

హరిజన కాలనీ నిర్మాణము

చిట్యాల, అక్టో 10

చిట్యాల గ్రామములో హరిజన కాలనీ నల్లగొండజిల్లా సాంఘిక సేవా శాఖాధికారి శ్రీ డి. వెంటయ్యగారి ప్రోత్సాహముతో 25 యిండ్లతో పూర్తికావచ్చుచున్నది. కాలనీ నిర్మాణానికి బాధ్యతతో పర్యవేక్షణ జరుపుతూ ఉన్న సాంఘికసేవా ఇన్స్పెక్టరు శ్రీ రంగనాయకులుగారు మరియు అర్గనైజరు శ్రీ చంద్రశేఖరుగారు అభినందనీయులుగా పరిగణింపబడుచున్నారు. యీ కాలనీ ప్రభుత్వ ఆర్థిక సహాయంతో మరియు హరిజనుల స్వయం కృషితో గావింపబడుచున్నది యీ హరిజన కాలనీ నిర్మాణములో ఉన్న యితర హరిజన కాలనీలకు ఆదర్శప్రాయంగా ఉండగలదని సాంఘికసేవా శాఖా డైరెక్టరు శ్రీ చంద్రశేఖరు [ఐ. ఎ. యస్] గారు సంతృప్తికరమైన అభిప్రాయము వెలిబుచ్చినట్లు తెలియుచున్నది.

.....

అన్ని రకాల చేపులు,

నవార్లు లేసులు అమ్మకాలను 1957 సం. పు ఆంధ్రప్రదేశ్ సాధారణఅమ్మకాల పన్నుచట్టం క్రింద విధించదగిన పన్నునుండి ప్రభుత్వం మినహాయించింది.

గ్రామ వార్తలు

సంతాప సమావేశము

దుబ్బాక, అక్టోబరు 10

మెదకుజిల్లాలోని దుబ్బాక గ్రామస్థులు, యువకులు, ఉత్సాహపూరితులు రచయితయునైన శ్రీ వేలేటి అంబదాస్ శర్మగారు తేది 8-10-1958 రాత్రి 11-30గంటలకు వ్యాధిగ్రస్థులై స్వర్గస్థులైరి. యీసందర్భంగా 4-10-58 సాయంత్రము 7 గంటలకు సర్వోదయ గ్రంథాలయములో శ్రీపి సోమేశ్వరరావుగారి అధ్యక్షతన సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు సమావేశమై, సంతాప సానుభూతులు తెలిపినారు. శ్రీ శర్మగారు గ్రంథాలయమునకు కార్యదర్శిగానుండి, చేసినసేవ ప్రశంసనీయము. అంతేగాక గ్రామములోని అభివృద్ధి కార్యక్రమాలలో, సాంఘిక దురాచారముల నివారణాచర్యలలో సముత్సుకతతో ముందుకువచ్చి పనిచేసినారు. సారస్వత రంగములో అవిశ్రాంతముగా కృషి సల్పినారు.

వీరి మరణము ప్రజలకు తీరని లోటని విచారాన్ని ప్రకటిస్తూ, వీరి రచనలను గ్రంథాలయ పక్షమున ప్రచురించి, వెలువరించుటకు తీర్మానించి వీరి ఆత్మకు శాంతి గలుగుటకు రెండు నిమిషాలు మౌనము వహించి భగవంతునితో ప్రార్థించి వీరికుటుంబమునకు సానుభూతి తెలుపబడినది.

హుజూరాబాద్ తాలూకా యువజన కాంగ్రెసు

హుజూరాబాదు, అక్టోబరు 10

హుజూరాబాదు తాలూకా యువజన కాంగ్రెసు ఎన్నికలు ఈ మధ్య జిల్లాయువజన కాంగ్రెసు కన్వీనర్ నరసింగరావుగారి అధ్వర్యమున జరిగి ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు

ప్రధాన కార్యదర్శి: శ్రీపి కిషన్ రావు, కార్యదర్శి: శ్రీఎం. మోహన్ రావు, సహాయ కార్యదర్శి: శ్రీఎల్. లక్ష్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు: ఎమ్ లక్ష్మీరాజము, డి. లింగయ్య, గంగిశెట్టి ఎర్రయ్య. మేరపెంటయ్య, ఎ. వెంకటనారాయణ, కె. ఉప్పలయ్య, వి. సంపత్‌కుమార్, శ్రీమన్ నారాయణ, జిల్లా కాంగ్రెసు డెలిగేట్లు: ఎ వైకుంఠము, ఆర్. భద్రయ్య.

సూర్యాపేట హైస్కూలు విద్యార్థి యూనియన్ ఎన్నికలు

సూర్యాపేట, అక్టోబర్ 10

1958-59 విద్యాసంవత్సరపు సూర్యాపేట హైస్కూలు విద్యార్థి యూనియన్ ఎన్నికలు శ్రీయుతులు విద్యా శాఖా డిప్యూటీ డైరెక్టరు జగన్నాథంగారి సమక్షములో జరిగినవి. ఈ క్రింది వ్యాలిసెట్ ఎన్నిక ప్రశాంతముగ జరిగినది.

అధ్యక్షులు వి. నర్సయ్య, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీ నివాసాచార్యులు. సహాయ కార్యదర్శి సత్తయ్య.

.....

"ప్రభుత్వ వసతి గృహ ప్రారంభోత్సవము"

మెటుపల్లి, అక్టో 10

తేది2-10-58గాంధిజయంతిసందర్భమున మెటుపల్లి తాలుకా కేంద్రములో కరీంనగర్ జిల్లా సమాజ సంక్షేమ శాఖవారి పక్షమునుండి స్థానిక ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల హరిజన, మరియు వెనుకబడిన విద్యార్థుల నిమిత్తము ఉచిత భోజన మరియు వసతి సదుపాయములతో శ్రీ చేపూరి రాజయ్య గుప్తగారి అధ్యక్షతన హాస్టల్ ప్రారంభోత్సవము జరుపబడెను. సమావేశములో గ్రామ ప్రముఖులు, అధ్యాపకులు మరియు ఇతర ప్రభుత్వోద్యోగులు పాల్గొనిరి. హాస్టల్ మరియు ప్రాముఖ్యము గురించి శ్రీ లక్ష్మీనృసింహారావు సహాయోపాధ్యాయుడు శ్రీ ఎస్. పోశాగౌడ్ తాలుకా విద్యాశాఖాధికారి శ్రీగంగుల భూమయ్య మరియు అధ్యక్షులగు శ్రీ చేపూరి రాజయ్య గుప్తగార్లు ఉపన్యసించిరి- తుదికి సమాజ సంక్షేమ శాఖా ఇన్స్పెక్టర్ గారి కృతజ్ఞతాభివందనములతో సమావేశము ముగిసినది.

కవి కథక సమ్మేళనము

నారాయణపురం, అక్టోబరు 10

ఇక్కడి శ్రీరామాగ్రంథాలయంలో ఈమధ్య కవికథక సమ్మేళనం జరిగింది. సమావేశానికి శ్రీ నరహరిస్వామిగారు అధ్యక్షత వహించారు.

కవి కథక సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ శ్రీ జి చంద్రమౌళిగారు కవి కథక సమ్మేళనాల ప్రయోజనాన్ని మరియు తెలంగాణామారుమూలలలో అణిగిమణిగియున్న రచయితలదుర్భర స్థితులనువివరించారు. ఈసమ్మేళనంలో శ్రీ అచ్చి వెంకటాచార్యులు, నల్లాన్ చక్రవర్తి వేదాంతాచార్యులు, జనార్దన్ రావు దేశపాండె, బి. అచ్యుతరాజు మొదలయిన కథకులు పాల్గొని శ్రోతలను ముగ్ధుల గావించారు.

శ్రీ న.చ. వేదాంతాచార్యులుగారు సమావేశంలో పాల్గొన్న రచయితలకు అభినందనలు తెలియజేశారు.

కొత్త సంవత్సరానికి పెరూ ప్రతినిధి అధ్యక్షత

అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సమావేశాలు ఢిల్లీలో సమాప్తి

న్యూఢిల్లీ, అక్టో 10

ఈ వారంమొదట్లో ఇక్కడ ప్రారంభమైన అంతర్జాతీయార్థిక సంస్థల సమావేశాలు నేటితో ముగిశాయి. కొత్తసంవత్సరానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల గవర్నర్లబోర్డు అధ్యక్షతకు పెరూ దేశ ప్రతినిధి ఎన్నుకోబడ్డాడు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల బోర్డు ఎన్నికలు నిన్న జరిగాయి. నలుగురు కొత్త డైరెక్టర్లు ఎన్నుకోబడ్డారు. ఇండియా, అమెరికా, బ్రిటన్, జాతీయ చైనా, ఫ్రాన్స్ దేశాలకు ఈ రెండు సంస్థల డైరెక్టర్లబోర్డులలోనూ శాశ్వత ప్రాతినిధ్యం ఉంది.

ప్రపంచబ్యాంకు కొత్తఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వీరు: ఇస్మాయిల్ బిన్ మహ్మద్ అలీ [మలయా], కార్లోస్ ఎన్. బ్రిగ్నాన్ [అర్జెంటీనా] టి. ఎల్. హామర్‌స్టెడ్లు [స్వీడెన్], జోస్ న్స్‌విలా [స్పెయిన్], మరోవ్రోఅ తొమ్మండుగురు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు తిరిగి ఎన్నికయ్యారు. వారు: థామస్ జాసిన్ [బెల్జియం], బి. లి. కాలగన్[ఆస్ట్రేలియా] ఓటోడానర్ [జర్మనీ], పీటర్ లీఫ్ టింగ్ [నెదర్లాండ్స్] లూఈమెపాడో [క్యుబా]. జార్జి మెడియా పెలాషియో [కొలంబియా]. లూయీబాంనిస్కీ[కెనడా], మహ్మద్ షోయబ్ [పాకిస్తాన్], తకేషీ వతన్‌బీ [జపాన్]

అంతర్జాతీయ ద్రవ్యనిధి కొత్త ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వీరు: ఫెలోఆస్ [ఫిన్లండ్], రోడ్రిగో గోమెజ్ [మెక్సికో], ఫిలిప్పీ ఫెరేరా [బ్రెజిల్]. సుమర్జో [ఇండోనీషియా]. తిరిగి ఎన్నికైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లువీరు: బి. బి. కాలగన్[ఆస్ట్రేలియా]. ఓట్మర్ ఎమింజర్ [జర్మనీ], కార్లో గ్రాగోనాని [ఇటలీ], పీటర్ లీఫ్ టింగ్ [నెదర్లాండ్స్], ఓట్లాలియో పెరనాగ్వా [బ్రెజిల్], అహ్మద్ జకీసాద్ [ఐక్య అరబ్ రిపబ్లిక్]. అంద్రీవాన్ కాంపెనోట్ [బెల్జియం], తకేషీ వతన్‌బీ [జపాన్].

అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు యీ మూరు వార్షిక సమావేశం వచ్చేస